ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

శుక్రవారం 1 ఆగస్టు 2025



అన్నదాత అర్హులు..

1,58,300 మంది

రేపు సుఖీభవ పథకం నిధుల విడుదల

త్రిశంకు స్వర్గంలో 4,300 మంది రైతులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఖరీఫ్ పెట్టుబడుల కోసం రైతులు ఎదురుచూస్తున్న తరుణంలో ప్రభుత్వం వారికి తీపి కబురు చెప్పింది. అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతుల ఖాతాల్లో శనివారం జమ చేయనుంది. జిల్లా వ్యాప్తంగా 1,58,300 మంది రైతులు పథకానికి అర్హులుగా వ్యవసాయశాఖ తేల్చింది. పీఎంకిసాన్ కింద రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.5,000 కలిపి మొత్తం రూ.7,000 సాయాన్ని తొలి విడతలో భాగంగా రైతులకు అందించనుంది. రెండు వారాల కిందటే లబ్ధిదారుల జాబితాను రైతు సేవా కేంద్రాలలో ప్రభుత్వం ప్రదర్శించింది. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని వ్యవసాయశాఖ రైతులను కోరింది. ఆర్ఎస్కేల్లో ప్రాథమికంగా ఉంచిన జాబితా ప్రకారం లబ్ధిదారుల సంఖ్య 1,52,500 ఉండగా, తుది జాబితాకు వచ్చేసరికి ఆ సంఖ్య 1,58,300కు చేరింది. ఈకేవైసీ పెండింగ్‌తో పాటు వేలిముద్రలు పడకపోవడం, భూ యజమాని మరణించిన మ్యుటేషన్ జరగకపోవడం వంటి కారణాలతో పథకానికి అర్హత ఉన్నప్పటికీ 4,300 మంది లబ్ధికి దూరంగా ఉన్నట్లు సమాచారం. వేళ్లపై రేఖలు చెరిగిపోవడం వంటి సాంకేతికకారణాలకు విరుగుడుగా ఫేస్, ఐరిస్ రికగ్నైజేషన్‌కు ప్రభుత్వం వీలుకల్పించినా రైతులకు అవగాహన కల్పించడంలో అధికారుల ఉదాసీనతతో పలువురు లబ్ధికి దూరమయ్యారు.

కౌలురైతుల ఎదురుచూపులు

అన్నదాత సుఖీభవ పథకం విషయంలో కౌలు రైతులు ఎదురుచూపులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజా ఆదేశాలలో కూడా ప్రభుత్వం వారికి లబ్ధిపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. దీంతో తమ సంగతి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో దాదాపు రెండు లక్షల మంది వరకు కౌలు రైతులు ఉన్నారు. సీసీఆర్సీ కార్డు ప్రామాణికంగా అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత నిర్ణయిస్తారని కౌలు రైతులు గంపెడాశలతో ఉన్నారు.

వితంతువులకు ప్రభుత్వం అండ

నేడు 4,233 మందికి స్పౌజ్ పింఛన్లు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఇంటి పెద్దను కోల్పోయి కుటుంబ పోషణ భారంగా మారిన వితంతువులకు అండగా ప్రభుత్వం నిలవనుంది. 2024 నుంచి ఇప్పటి వరకు కూడా వచ్చిన స్పౌజ్ దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన 4,300 మంది వితంతువులకు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందించనుంది. వీరందరికి శుక్రవారం ఉదయమే సిబ్బంది వెళ్లి పింఛన్ అందించేలా డీఆర్‌డీఏ విభాగం ఏర్పాట్లు పూర్తి చేసింది. కొత్తగా స్పౌజ్ పింఛన్ల మంజూరు విషయంలో నిబంధనల్లో సైతం ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిం చింది. యాప్‌లో వివరాలు నమోదుతో పాటు నిర్దిష్ట కాలపరిమితి లోపులోనే పింఛన్లకు ఆమో దం తెలపాల్సి ఉంది. కానీ ఈ నిబంధనలను సైతం పక్కనపెట్టి యాప్‌లో నమోదు ప్రామాణికంగా తీసుకోకుండా సిబ్బంది చేత దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి వాటి ద్వారానే అర్హులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్తగా అందిన దరఖాస్తుల్లో దాదాపు 75 శాతం అర్హత సాధించినట్లు డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా పర్చూరు నియోజకవర్గంలో 836 మంది స్పౌజ్ పింఛన్ అందుకోనున్నారు. అద్దంకి 835, రేపల్లె 756, వేమూరు 720, బాపట్ల 547, చీరాల నియోజకవర్గంలో 539 మంది వితంతువులు పింఛన్ ఫలాలు అందుకోనున్నారు

అమృత్ అమల్లో తీవ్ర జాప్యం

ఏడాదిగా టెండర్ ప్రక్రియలోనే పనులు

అమృత్ 2.0 పనుల అంచనాల్లో మార్పులు

రూ.1092.60 కోట్ల నుంచి రూ.1,136 కోట్లకు పెరుగుదల

అమృత్.. మళ్లీ వాయిదా

మున్సిపల్ పట్టణాల్లో అమృత్ అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందని ద్రాక్ష చందాన మారాయి. గత వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన అమృత్ 2.0ను కూటమి ప్రభుత్వం పట్టాలెక్కిం చేందుకు ప్రయత్నిస్తున్నా పనులు ముందుకు సాగడంలేదు. అభివృద్ధి పనులు టెండర్ల దశ దాటనంటు న్నాయి. వాయిదాలకే టెండర్లు పరిమితమవుతున్నాయి. ఏడాదిగా పనులు టెండర్ ప్రక్రియలోనే ఉన్నాయి. గుంటూరు నగర పాలక సంస్థ సహా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో అమృత్ 2.0 పథకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన మారింది. పీపీపీ తరహాలో పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా టెండర్ నిర్వహణ మళ్లీ వాయిదా పడింది. జూలై 24 నుంచి ఆగస్టు 7కు వాయిదా పడిన టెండర్లు మళ్లీ వాయిదా పడ్డాయి.



అమృత్ పథకంలో రూ.5.60 కోట్లతో అభివృద్ధి చేయనున్న నరసరావుపేట కత్తవ చెరువు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

గుంటూరు నగర పాలక సంస్థ సహా పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని మున్సిపాల్టీల్లో పీపీపీ తరహా విధానంలో అమృత్ 2.0 ప్రగతి పనుల టెండర్‌ను ఇటీవల ప్రజారోగ్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ పిలిచింది. నీటి పథకాల విస్తరణ, చెరువుల ఆధునికీకరణ, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల పనులకు రూ.1092.40 కోట్ల అంచనా వేసి ప్రజారోగ్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ టెండర్లు ఆహ్వానించింది. అయితే కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో జూలై 24న ముగియాల్సిన టెండర్‌ను ఆగస్టు 7 వరకు పొడిగించారు. సిమెంటు, స్టీలు, కార్మికుల కూలి మెటీరియల్ ప్రామాణిక రేట్లు(ఎస్ఓఆర్)ను (మిగతా 6లో)



రైతులతో సమావేశం నిర్వహించిన ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు(ఫైల్‌ఫొటో)

సోలార్ హబ్‌కు.. వడివడిగా అడుగులు

18 వందల ఎకరాల్లో ఏర్పాటుకు సన్నాహాలు

భూసేకరణకు యజమానులతో సమావేశాలు

బల్లికురవ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): అద్దంకి నియోజకవర్గ పరిధిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో సోలార్ హబ్ ఏర్పాటుకు ఒడిఒడిగా అడుగులు పడుతున్నాయి. సోలార్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదంతో భూసేకరణపై మండల, జిల్లా స్థాయిలో అధికారులు దృష్టి సారించారు. బల్లికురవ మండలం ఎస్ఎల్ గుడిపాడు, సంతమాగులూరు మండలం కుందుర్తి, మామిళ్లపల్లి గ్రామాల పరిధిలో సోలార్ హబ్ పరిశ్రమ ఏర్పాటకు భూములు అనువుగా ఉన్నాయని అధికారులు నివేదికలు పంపారు. 18 వందల ఎకరాల్లో ఈ పరిశ్రమ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేశారు. రెండు మండలాల పరిధిలో ప్రభుత్వ భూమి 216 ఎకరాలు ఉంది. కాగా మరో 1584 ఎకరాలను సేకరించేందుకు అధికారులు రైతులతో పలు మార్లు సమావేశాలు కూడా నిర్వహించారు. ఆగస్టు 10న కలెక్టర్ రైతులతో సమావేశం కానున్నారు. అన్నీ అనుకున్నట్లుగా జరిగి పరిశ్రమ ఏర్పాటైతే ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందనున్నాయి.

తల్లిపాలే బిడ్డకు.. మొదటి వ్యాక్సిన్!

- నేటి నుంచి తల్లి పాల వారోత్సవాలు



నేటి నుంచి దీపం-2 ఉచిత సిలిండర్ల బుకింగ్స్ ప్రారంభం



- ఏప్రిల్ - జూలై వరకు 10.94 లక్షల మందికి సబ్సిడీ విడుదల
- రూ. 89.57 కోట్ల నగదు బ్యాంకు ఖాతాల్లో జమ

సునామీ సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్

ఓవరాల్ ఛాంపియన్ గా

కడప క్లస్టర్ విద్యార్థులు

- ముగిసిన నవోదయ విద్యార్థుల యోగా పోటీలు

8

గంజాయి ముఠా అరెస్టు

- తెనాలిలో 5.200 కేజీల స్వాధీనం.. 13మంది అరెస్టు

కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన..

తండ్రికి పదేళ్ల జైలు

మ్యాజిక్ డ్రెయిన్స్‌పై దృష్టిపెట్టండి

- పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ

6




సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

వరద సహాయక చర్యలకు సిద్ధం కావాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వరదలు వస్తే సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన, ముందస్తు ప్రణాళిక అంశాలపై ఆర్డీవోలతో గురువారం కలెక్టరేట్‌లో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల నిర్వహణపై సూక్ష్మస్థాయిలో సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. వరద వస్తే మునిగే ప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాలు, జనాభా వివరాలను సేకరించి ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో గుర్తించాలన్నారు. దెబ్బతినే గృహాలు, ప్రాంతాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో వర్షాలతో జలాశ యాల నుంచి దిగువకు భారీగా నీరు విడుదల అవుతున్నందున లంకగ్రామాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. 14 నివాస ప్రాంతాలు మునిగే అవకాశం ఉందన్నారు. కరకట్టలు బలహీనంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ఇసుకబస్తాలతో బలోపేతం చేయాలన్నారు. మరబోట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల గుర్తింపు, మూడునెలలకు సరిపడ నిత్యావసరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి సంయుక్త కలెక్టర్, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి,సీపీవో షాలెంరాజు పాల్గొన్నారు.

తనిఖీలు తాయిలాలు



- బీఈడీ కళాశాలల అఫిలియేషన్‌లో అక్రమాలు
- అధ్యాపకులు, విద్యార్థులు లేకుండానే అనుమతి
- అడిగినవన్నీ సమకూరిస్తేనే తనిఖీలని వేధింపులు
- ఏఎన్‌యూ అధికారుల తీరుపై మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదులు

గుంటూరు(విద్య), జూలై 31 (ఆంధ్రజ్యోతి): భవనాలు లేవు..విద్యార్థులు ఉండరు.. బోధన చేసే అధ్యాపకులు ఉండరు.. అయినా ఆచార్య నాగార్జున వర్సిటీ పరిధిలో బీఈడీ కళాశాలలు కొనసాగుతున్నాయి. కళాశాలల అనుమతులు, గుర్తింపునకు సంబంధించి ఏటా జరిగే తనిఖీలు కేవలం తూతూమంత్రంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వర్సిటీ నుంచి తనిఖీలకు వచ్చే అధికారులు, ఆచార్యలను సంతృప్తి పరిస్తే నిబంధనలు అమలు చేయకున్నా ఆ రెండేళ్లకు అనుమతులు వచ్చేస్తాయి. ఇలా వచ్చే అనుమతులతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో పలు బీఈడీ కళాశాలలు కొనసాగుతున్నాయి. బీఈడీ కళాశాలకు సంబంధించి 2025-27 విద్యా సంవత్సరానికి జూలై 30 లోపు గుర్తింపు కోసం(అఫిలియేషన్) తనిఖీలు జరపాలి. అయితే తనిఖీలు అస్తవ్యస్తంగా జరిగాయని (మిగతా 6లో)



కృష్ణమ్మ పరవళ్లు

2,43,829 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో

శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి గురువారం 2,82,609 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,96,742 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,273, కుడి కాల్వ ద్వారా 8604, ఎడమ కాల్వ ద్వారా 7110, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కుల చొప్పున ఔట్‌ఫ్లోగా 2,43,829 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయంలో ప్రస్తుతం 585.10 అడుగుల్లో నీరు ఉంది.

- సత్రశాలలోని టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి 14 క్రస్ట్ గేట్ల ద్వారా 2 లక్షల 32 వేల క్యూసెక్కుల నీ టిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 74.28(6.280 టీఎంసీలు) మీటర్లు అంటే 244 అడుగుల నీరు ఉంది. సాగర్ నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లు విడుదల చేస్తున్నారు.
- పులిచింతలకు ఎగువ నుంచి 2,24,403 క్యూసెక్కులు వస్తుండగా 2,04,904 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



కొల్లూరు : అరవింద వారధి వద్ద వరద ప్రవాహం

- నదిలో గట్లను ఆనుకుని ప్రవాహం
- జలాశయాలకు కొనసాగుతున్న వరద
- సాగర్‌లో 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల
- ప్రకాశం బ్యారేజి నుంచి 2.51 లక్షల క్యూసెక్కులు..
- పెసర్లంక గండి నుంచి కరకట్ట వైపు వరద ప్రవాహం

కొల్లూరు, తాడేపల్లిటౌన్, దుగ్గిరాల, విజయపురిసౌత్, రెంటచింతల, అచ్చంపేట, దాచేపల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఉరకలెత్తుతూ వస్తోన్న కృష్ణమ్మతో జలాశయాలు నిండిపోతున్నాయి. దీంతో వచ్చిన వరదను వచ్చినట్లుగానే దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నాగార్జునసాగర్ దిగువ నుంచి రేపల్లెలోని తీర ప్రాంతం వరకు నదిలో నీరు గట్లను తాకుతూ ప్రవహిస్తోంది. నదితీర గ్రామాలైన పొందుగల, రామాపురం, భట్రుపాలెం, కాట్రపాడు, తంగెడ రేవుల వద్ద ఉన్న పుష్కర ఘాట్లు నీటితో నిండిపోయాయి. ప్రమాదకర సంఘటనలకు తావు లేకుండా ఆయా శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. రాత్రి వేళ గస్తీని ఏర్పాటు చేశారు. ప్రవాహం పెరిగినా ఒడ్డున జీవనం సాగించే వారికి ఇబ్బంది లేకుండా ముందస్తుగా హెచ్చరికలు చేస్తున్నారు. పల్లెకార్లు నదిలో (మిగతా 6లో)

ఏబీసీ కెనాల్‌కు అందని

సాగర్ నీరు

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులతో ఆటంకం

నీటి విడుదల వాయిదా.. ఆయకట్టు రైతుల్లో ఆందోళన

అద్దంకి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నుంచి సాగునీటి విడుదలతో కుడి కాల్వ పరిధిలో సాగు సందడి మొదలైంది. అయితే అద్దంకి బ్రాంచ్ కెనాల్(ఏబీసీ) ఆయకట్టు రైతులు మాత్రం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఏబీసీపై 33వ మైలు వద్ద అద్దంకి- బల్లికురవ- సంతమాగులూరు ఆర్అండ్‌బీ రోడ్డులో బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. ఈ పనుల కారణంగా ఏబీసీకి సాగునీటి పారుదలకు ఆటంకంగా మారింది. శిథిలమైన బ్రిడ్జి నిర్మాణానికి ఇటీవల మంత్రి గొట్టిపాటి రవికుమార్ రూ.2 కోట్లు మంజూరు చేయించారు. దీంతో పది రోజుల క్రితం నిర్మాణ పనులు ప్రారంభించి డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేశారు. అయినా ఏబీసీకి నీటి విడుదల సాధ్యం కావడంలేదు. సాగర్ నుంచి బుగ్గవాగు ద్వారా ఒంగోలు వెళ్లే మెయిన్ కెనాల్‌లో నీరు ప్రవహిస్తోంది. అయితే ఎగువన ఉన్న అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు మాత్రం నీటి విడుదల జరగలేదు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభ దశలో ఉండటంతో నీటి విడుదలను తాత్కాలికంగా వాయిదా వేశారు. దీంతో ఏబీసీ ఆయకట్టులోని పల్నాడు, బాపట్ల జిల్లాల రైతులు సాగు నీటి కోసం కనీసం మరో పక్షం రోజులు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే అప్పటికి పనులు పూర్తి అవుతాయని అధికారులు చెప్తున్నా రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాలు నమ్ముకుని మెట్ట పంటలను, బోరు బావుల కింద వరి నారుమళ్లు పలువురు సాగు చేశారు. వర్షాలు సరిపడా పడకపోవడం.. ఇప్పట్లో సాగర్ నీరు అందదని తెలిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువుల్లో కూడా నీరు సరిపడా లేదని, అధికారులు స్పందించి వేగవంతంగా పనులు పూర్తిచేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ఆలస్యం అయ్యే పరిస్థితుల్లో 31వ మైలు వరకు నీటి విడుదల చేసి అదనంగా వచ్చే నీటిని భవనాసి ఎస్కేప్ ఛానల్‌కు మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఎన్ఎస్‌పీ ఈఈ సతీష్‌ను వివరణ కోరగా ఏబీసీ పరిధిలో ప్రస్తుతం నీటి అవసరం అంతగా లేదని, 15 రోజుల్లో పనులు పూర్తి చేసి నీరు విడుదల చేస్తామన్నారు.



అద్దంకి బ్రాంచ్ కెనాల్‌పై అద్దంకి-బల్లికురవ-సంతమాగులూరు రోడ్డులో జరుగుతున్న పనులు

మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఇద్దరి ఎంపిక


పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులతో లిఫ్టర్లు కాంతాకుమారి, జ్యోతి వర్మ

మంగళగిరి సిటీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కేరళలోని కోజికోడ్‌లో శనివారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు జరుగనున్న నేషనల్ మాస్టర్స్ క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు గుంటూరు జిల్లా నుంచి ఇద్దరు మహిళా లిఫ్టర్లు ఎంపికైనట్టు పవర్ లిఫ్టింగ్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కరరావు, షేక్ సంధాని తెలిపారు. కాంతా కుమారి మాస్టర్స్-1 క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ 76 కిలోల విభాగంలో, జ్యోతి వర్మ మాస్టర్స్-2 క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ 69 కిలోల విభాగంలో పాల్గొంటారని చెప్పారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పవర్ లిఫ్టర్లను ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మద్ది ప్రభాకర్‌రావు, అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సకల కోటేశ్వరరావు, జిల్లా వైస్‌చైర్మన్ ఆర్‌ఎన్ వంశీకృష్ణ, కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన..

తండ్రికి పదేళ్ల జైలు

నరసరావుపేట లీగల్, జూలై 31, (ఆంధ్రజ్యోతి): ఐదవ తరగతి చదువుతున్న పట్టణానికి చెందిన ఓ చిన్నారి పట్ల తండ్రే అసభ్యంగా ప్రవర్తించినట్లు నేరం రుజువు కావడంతో.. నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయ అధికారి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం గురువారం తీర్పునిచ్చారు. వివరాల మేరకు.. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ వివాదాల నేపథ్యంలో తన భార్యకు దూరంగా ఉంటున్నాడు. నిందితుడికి ముగ్గురు ఆడ పిల్లలు సంతానం. చివరి కుమార్తె తండ్రి వద్ద ఉంటోంది. 2024 సెప్టెంబర్ 7న రాత్రి 9 గంటల సమయంలో నిందితుడు మద్యం సేవించి వచ్చి.. కూతురితో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆ చిన్నారి ఇంటి పక్కన వారికి చెప్పడంతో.. వారు స్వచ్ఛంద సేవా సంస్థకు సమాచారం ఇచ్చారు. సదరు సంస్థ వారు ఐసీడీఎస్‌కు సమాచారం అందించారు. వారు రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు అవడంతో పై విధంగా కోర్టు తీర్పు ఇచ్చింది. కేసును రెండో పట్టణ సీఐ హైమారావు దర్యాప్తు చేయగా, ఏపీపీ బర్కత్ అలీ ఖాన్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

భోజనంలో బల్లి పడిన మాట నిజమే

● ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమాదం లేదు ● డీఈవో రేణుక


మాట్లాడుతున్న డీఈవో రేణుక

తెనాలి అర్బన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ శిక్షణలో ఉన్న వారికి వడ్డించిన భోజనంలో బల్లి పడిన మాట వాస్తవమేనని కానీ, ఎవరికీ.. ఎలాంటి ప్రమాదం లేదని జిల్లా విద్యా శాఖాధికారి సి.వి రేణుక తెలిపారు. జేఎంజే మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన కేజీబీవీల్లో పని చేస్తున్న పీజీటీలకు జేఎంజే మహిళా కళాశాలలో ఆరు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ సోమవారం ప్రారంభమైందన్నారు. బుధవారం రాత్రి భోజనం చేస్తున్న వారికి కూరలో బల్లి కనబడిందని, కానీ, అది కూరలో ఉడకలేదని చెప్పారు. దీని వల్ల ముందుగా భోజనం చేసిన 40 మంది ఉపాధ్యాయులలో నలుగురు ప్యానిక్ కావడం వల్ల అస్వస్థతకు లోనయ్యారని పేర్కొన్నారు. వారిని ప్రకాశం రోడ్డులోని హెల్త్ హాస్పిటల్‌లో ముందు జాగ్రత్త నిమిత్తం చేర్చామని, ఎలాంటి సమస్య లేకపోవడంతో మధ్యాహ్నం డిశ్చార్జ్ కూడా అయ్యారని డీఈఓ వెల్లడించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల భోజనం సరఫరా చేసిన వెండర్‌ను తొలగించి, మరొకరిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ శాంత మాట్లాడుతూ, శిక్షణకు వేదిక మాత్రమే ఇచ్చామని, ఉపాధ్యాయులకు అల్పాహారం, భోజనం సరఫరా తమది కాదని దీనిపై తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉమామహేశ్వరి, అనిత, అరుణ, మేరికుమారి పాల్గొన్నారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్టు

- 5.200 కేజీల గంజాయి స్వాధీనం, 13మంది అరెస్టు
- గంజాయిపై ఉక్కుపాదం, నిరంతర నిఘా
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ జనార్ధన్‌రావు


నిందితులను చూపున్న డీఎస్పీ జనార్దనరావు

తెనాలి రూరల్, జూలై31 (ఆంధ్రజ్యోతి): గంజాయి రహితంగా తెనాలి సబ్ డివిజన్‌ను తీర్చిదిద్దేలా నిరంతరం పోలీసుల నిఘాతో విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని డీఎస్పీ జనార్దన్‌రావు పేర్కొన్నారు. బుధవారం కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం మాల డొంక దిగువన గంజాయి విక్రయం, సేవిస్తున్నారని పక్కా సమాచారంతో తెనాలి రూరల్, కొల్లిపర పోలీసులు సంయుక్తంగా చేసిన దాడుల్లో 13 మందిని అరెస్ట్ చేసి, 5,200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం తెనాలి రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితులను చూపుతూ డీఎస్పీ జనార్దనరావు కేసు వివరాలను వెల్లడించారు. గంజాయికి బానిసలుగా మారిన కొల్లిపరకు చెందిన మల్లోల శక్షభస్‌బాబు, మంద్రురాజ్‌కుమార్, ఆరే ఆదిత్య, అమిరే ఆనంద్‌కిషోర్, వల్లభాపురానికి చెందిన పాముల రుషిబాబు, మంగళగిరి మండలం కాజకు చెందిన కారంకి నిఖిల్‌కుమార్, అత్తోటకు చెందిన యర్రు శశికుమార్ గంజాయికి బానిసలై వైజాగ్ ఏజెన్సీలోని పాడేరు సమీపంలోని కించముండలో నివాసం ఉండే పరమేశ్వర్ వద్ద గంజాయి కొనుగోలు చేసి తీసుకు వచ్చి సేవిస్తున్నారని తెలిపారు. గంజాయిని చిన్న ప్యాకెట్లుగా తెనాలి, కొల్లిపర పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారన్నారు. వీరి వద్దకు గంజాయికి బానిసలైన కొల్లిపర గ్రామానికి చెందిన పోకూరి శ్రీను, గరిక గోపీనాథ్, మేడా ప్రవీణ్, దాసరి చేతస్, రేపల్లె పట్టణం ప్రభల వారి వీధికి చెందిన కొసరాజు రోహిత్‌నాగ్, విశాఖపట్నంకి చెందిన కొచ్చెర్ల సత్యసాయి చక్రవర్తి వారి వద్ద కొని సేవిస్తున్నట్లు చెప్పారు. పోలీసులు జరిపిన మెరుపు దాడుల్లో రూ.80వేలు విలువజేసే గంజాయి స్వాధీనం చేసుకుని, 13 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గంజాయి సేవించేవారిలో.. ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులున్నారని తెలిపారు. విక్రయదారుల్లో కొందరు కొల్లిపర స్టేషన్లో పలు దొంగతనాలు, గంజాయి కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారని వివరించారు. గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సీఐ ఉమేష్, ఎస్ఐ కోటేశ్వరరావు, ఆనంద్, ఏఎస్ఐ ప్రసాదరావు, హెడ్ కానిస్టేబుల్స్ రామకోటేశ్వరరావు, రమేష్, పోలీస్ కానిస్టేబుల్స్ చంద్రకుమార్, విజయశేఖర్, కుర్మారావు, నాగబాబు, నాగరాజు, రవి, సుబ్బారెడ్డి, లంకవరపు ప్రసాద్‌ను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ పరవళ్లు

(5వ పేజీ తరువాయి)

చేపల షికారుకు వెళ్లకుండా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సాగర్ జలాశయం నుంచి 26 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేస్తుండడంతో గురువారం పర్యాటకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి జలశోయగాలను వీక్షించి తరించారు. సెల్ఫీలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు. ప్రాజెక్ట్ అందాలను తిలకిస్తూ సందడి చేశారు. ఎగువ నుంచి గురువారం 2 లక్షల 54వేల 128 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్లు నీటిపారుదల శాఖ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా 60 గేట్లను 6 అడుగులు, 10 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు 2లక్షల 49వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు పశ్చిమ డెల్టా కాల్వలకు 16వేల 909 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. బ్యారేజి దిగువన నదీ పరివాహక ప్రాంత లంకల్లో నివాసితులు మత్స్యకారులు, పశుకాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

నిలకడగా ప్రవాహం..

కొల్లూరు మండలంలోని పెసర్లంక అరవింద వారధి వద్ద గంట గంటకు కృష్ణానది వరద ప్రవాహం పెరుగుతూ వచ్చింది. సాయంత్రం గండిలో నుంచి వరద ప్రవాహం కొల్లూరు నక్కపాయ వరకు గోతులను ముంచుతూ ప్రవహించింది. నదీ ప్రవాహాన్ని కొల్లూరు తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ అమర్‌వర్ధన్, ఆర్సీ ఏఈ విజయరాజులు పర్యవేక్షించారు. భట్టిప్రోలు మండల పరిధిలో విస్తరించి ఉన్న కృష్ణానదిలో కూడా వరద ప్రవాహం ప్రస్తుతం నిలకడగా కొనసాగుతుంది.

టెండర్.. మళ్లీ వాయిదా

(5వ పేజీ తరువాయి)

ఏటా ప్రభుత్వం జూలైలో పెంచుతుంది. అయితే అమృత్ టెండర్ సమయంలో పెంచిన ఎస్ఓఆర్ రేట్లు అందుబాటులోకి రాలేదు. పాత రేట్ల ప్రకారం టెండర్ పిలవగా కాంట్రాక్టర్లు కొత్త రేట్లు కోరుతుండటంతో 7న ముగియాల్సిన టెండర్‌ను వాయిదా వేశారు. సుమారు 4 నుంచి 5 శాతం వరకు ఎస్ఓఆర్ రేట్లను పెంచుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. పెరిగిన రేట్ల ప్రకారం 4 శాతాన్ని ప్రామాణికంగా తీసుకుంటే పనుల వ్యయం దాదాపు రూ.43.70 కోట్లు పెరగనున్నది. ఈ ప్రకారం రూ.1092.40 కోట్ల నుంచి రూ.1,136 కోట్లకు పెరగనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇక కాంట్రాక్టర్లదే నిర్వహణ బాధ్యత

మూడు జిల్లాల్లో అమృత్ 2.0 పథకం పనులను ఒకే ప్యాకేజీ కింద పీపీపీ తరహాలో టెండర్ నిర్వహిస్తున్నారు. పనుల సమయంలో మొత్తం వ్యయంలో ప్రభుత్వం 50 శాతం సొమ్ము కాంట్రాక్టరుకు చెల్లిస్తుంది. పీపీపీ విధానంలో పదేళ్ల పాటు ఆయా పనుల నిర్వహణ బాధ్యత సంబంధిత కాంట్రాక్టర్‌దే. నిర్ణీత గడువులోపు పనులు దెబ్బతిన్నా కాంట్రాక్టరే నిర్వహించాల్సి ఉంటుంది. దీనివల్ల పనులు పూర్తి నాణ్యతతో జరుగుతాయని ఇంజనీర్లు చెబుతున్నారు. నిర్వహణ ఖర్చు కాంట్రాక్టరే భరించాల్సి ఉండటంతో పనుల్లో లోపాలు ఉండవంటున్నారు. ఇలా పూర్తి చేసిన పనికి పదేళ్లలో కాంట్రాక్టర్‌కు ప్రతి మూడు నెలలకు ఒకసారి మిగిలిన 50 శాతం నగదుకు వడ్డీతో కలిపి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇలా 40 వాయిదాల్లో కాంట్రాక్టర్ ఖర్చు చేసిన మొత్తాన్ని చెల్లిస్తుంది. అయితే ఈ నూతన విధానంలో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపుతారా లేదా అన్న సందేహాలు నెలకున్నాయి.

తనిఖీలు.. తాయిలాలు

(5వ పేజీ తరువాయి)

ఆరోపణలున్నాయి. వర్సిటీలోని ఓ అధికారి అండతో యథేచ్ఛగా అక్రమాలు సాగుతున్నాయని అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. తాను తనిఖీలకు రావాలంటే నాటుకోడి కూర, రాగి సంగటి ఉండాలనని ఓ అధికారి పట్టుపడుతున్నట్లు కళాశాలల యాజమాన్యాలు వాపోతున్నాయి. ఆయన తనిఖీలకు వస్తే అడిగినవన్నీ సమకూర్చాల్సి వస్తుందని తెలిపారు. మార్కాపురంలో ఓ కళాశాల నిర్వాహకులను వేధించిన ఓ ఆచార్యుడి విషయం ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ పేషీకి చేరినట్లు సమాచారం. వర్సిటీలో అనేక ఆరోపణలు ఉన్న ఓ అధికారి తనిఖీల పేరుతో లక్షల వసూలు చేస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు కళాశాలల యాజమాన్యాలు ఫిర్యాదు చేశాయని తెలిసింది.

● తెనాలిలో వైసీపీ నేతగా చలామణి అయ్యే వ్యక్తికి బాపట్ల డిగ్రీ కళాశాలలో విధులు అప్పగించారు. ఇదే వైసీపీ నేతకు నరసరావుపేటలో మరో వైసీపీ నేతకు చెందిన బీఈడీ కళాశాలలో అధ్యాపకుడిగా అప్రూవల్ ఇచ్చారు. ఇలా ఒకేసారి డిగ్రీ, బీఈడీ కళాశాలల్లో లెక్చరర్‌గా ఎలా అప్రూవ్ చేస్తారని అధ్యాపకులు ప్రశ్నిస్తున్నారు.

● ఒరిజినల్ సర్టిఫికెట్లు లేకపోయినా కేవలం జిరాక్స్ కాపీలతో తెలంగాణకు చెందిన అధ్యాపకులకు ఇక్కడి కళాశాలల్లో అప్రూవల్ ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి.

● ఓ వైసీపీ నేతకు చెందిన డిగ్రీ, బీఈడీ కళాశాలలో రెండింటికి ఒకేసారి అప్రూవల్ చేయడమే కాకుండా అరవై ఏళ్లు దాటిన వారిని అధ్యాపకులుగా నియమించినట్లు సమాచారం.

రైల్వే అధికారుల మెగా రక్తదానం



రక్తదానం చేస్తున్న రైల్వే అధికారులతో డీఆర్‌ఎం సుథేష్ణ సేన్

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్తు ప్రాంగణంలోని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సహకారంతో రైల్వే అధికారులు గురువారం స్థానిక పట్టాభిపురంలోని రైల్ వికాస్ భవన్‌లో మెగా రక్తదానం చేశారు. డీఆర్‌ఎం సుదేష్ణ సేన్ నాయకత్వంలో మొత్తం 67 మంది రైల్వే అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌ఎం మాట్లాడుతూ తాను చిన్నతనం నుంచి క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్నానని చెప్పారు. క్లిష్టమైన వైద్య, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే శక్తి రక్తానికే ఉందన్నారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం ఎం రమేష్‌కుమార్, సీనియర్ డీపీవో షాబాజ్ హనూర్, సీనియర్ డీఎఫ్‌శ్రీం అమూల్య బి.రాజ్, డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్ కార్తికేయ గడఖ్, డీసీఎం కమలాకర్‌బాబు, డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ విజయ కీర్తి, ఏఎస్‌సీ శైలేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఇద్దరు ఇంటర్ విద్యార్థుల అదృశ్యం

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తురకపాలెం రోడ్డులోని ఓ కళాశాల నుంచి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు అదృశ్యమయ్యారు. ప్రకాశం జిల్లా బెల్లంకొండవారి పాలేనికి చెందిన తాడికొండ శివ చరణ్‌కుమార్ (16), ప్రకాశం జిల్లా తాళ్లూరులోని మాధవపురానికి చెందిన వంగ పాటు వీరాంజనేయులు (16) బుధవారం రాత్రి 9:30 గంటల సమయంలో హాస్టల్ నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర రావు ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మొసలి భయం


రామన్నకుంట ఒడ్డున మొసలి

మాచవరం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామ సమీపంలో ఉన్న రామన్నకుంటలో మొసలి సంచారం చేస్తోంది. దీంతో స్థానికులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. గతంలో కూడా ఈ కుంటలో మొసలి బయటకు వచ్చి పొలాల్లో తిరుగు తుండటంతో స్థానిక రైతులు సంబంధిత అధికా రులకు సమాచారం ఇచ్చారు. వారు దానిని పట్టుకొనేందుకు బోన్లు కూడా ఏర్పాటు చేశారు. ఐతే అది చిక్కకుండా.. కుంటలోనే సంచారం చేస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు కుంట నిండింది. మొసలి గురువారం ఉదయం కుంట ఒడ్డు మీద ఉండటాన్ని స్థానికులు గమనించి.. అధికారులకు సమాచారం చేరవేశారు. మొసలిని సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు.

వరికపూడిశల ప్రకాశం, పల్నాడుకు వరం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్


కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజలకు వరికపూడిశల ప్రాజెక్టు ఒక వరం అని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అటవీ శాఖకు రూ.14.81 కోట్లు ఇచ్చి వరికపూడిశల ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్లడం ఎంతో సంతోషకరమన్నారు. వరికపూడిశల ప్రాజెక్టు ద్వారా పల్నాడు జిల్లా మచర్ల, వినుకొండ, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో 1,00, 114 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. నిధులు జమ కావడం, అటవీశాఖ నుంచి అడ్డంకి తొలగిపోవడంతో తొలి, రెండవ దశల నిర్మాణలకు అవకాశం ఏర్పడిందన్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవ చూపడంతో నిధుల సమస్య పరిష్కారమైందని పేర్కొన్నారు. ఏడు దశాబ్దాల తమ కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెరవేర్చటంతో అటు ప్రకాశం, ఇటు పల్నాడు జిల్లా రైతులు సంతోష పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

నరసరావుపేటలో రామ్‌రాజ్ షోరూం


రామ్‌రాజ్ షోరూంను ప్రారంభిస్తున్న ప్రముఖులు

నరసరావుపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వస్త్ర రంగంలో ప్రసిద్ధి చెందిన రామ్‌రాజ్ కాటన్ సంస్థ నరసరావుపేటలోని అరుండల్ పేటలో కొత్త షోరూం ఏర్పాటు చేసింది. ఈ షోరూంను గురువారం ఉదయం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు లాంఛనంగా ప్రారంభించారు. వినుకొండ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ కడియాల లక్ష్మీ గొట్టిపాటి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఏపీ రెడ్డి జేఏసీ పొలిమేర వెంకటరెడ్డి తొలి కొనుగోలు చేశారు. రామ్‌రాజ్ కాటన్ చైర్మన్ కేఆర్ నాగరాజన్ అతిథులను స్వాగతించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రామ్‌రాజ్ కాటన్ అన్ని ఉత్పత్తులు మృదువైన కాటన్ ఫ్యాబ్రిక్స్‌తో తయారు చేయబడ్డాయన్నారు. వీటిని వస్త్ర రంగంలో నిపుణులు రూపొందించి విక్రయిస్తారన్నారు. ధోతీలు, చొక్కాలు, బనియన్లు దక్షిణ భారతదేశంలోనే కాకుండా ఉత్తర భారతదేశంలోనూ అందుబాటులో ఉన్నాయని వివరించారు.

పరారీలో వ్యాపారులు? ఆందోళనలో రుణదాతలు

నరసరావుపేట లీగల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఒకే కుటుంబంలోని వ్యాపారులు పరారీలో ఉన్నట్లు విస్తృత ప్రచారం జరగుతోంది. ఆ ఇద్దరి మొబైల్స్ స్విచ్ ఆఫ్ అని మెసెజ్ వస్తుందని రుణదాతలు చెబుతున్నారు. సదరు వ్యక్తులు రెండు రోజుల నుంచి వారు పట్టణంలో లేరని, రూ.60 కోట్ల నుంచి రూ.70 కోట్ల వరకు పలువురి వద్ద రుణాలు తీసుకున్నారని చెబుతున్నారు. పట్టణంలో వీరు ప్రముఖ కంపెనీ ద్విచక్ర వహనాల వ్యాపారం నిర్వహించారు. పట్టణంలోనే ఒక ప్రముఖ నగల వ్యాపారి కోర్టులో క్రెడిటర్ ఐపీ దాఖలు చేయడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	116, 124, 135
చికెన్ విత్ స్కిన్(కిలో)	220.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	230.00

42,014 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 39,238 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 42,014 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,042 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9500	13100
నెంబరు. 5	10000	13300
273	10000	12800
341	10000	14000
4884	---	----
సూపర్ 10	---	---
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14200
షార్క్-1	----	---
బ్యాడిగి	10000	12600
దేవనూరు డీలక్స్	10000	12500

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	9600	12500
ఏసీ కామన్ వెరైటీ		
334	9500	12600
నెంబరు. 5	10000	13400
273	---	---
341	10000	14300
4884	10000	12700
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13800
బ్యాడిగి	10000	12200
దేవనూరు డీలక్స్	10000	12600
తాలుకాయలు	4500	7000

దోమల నివారణకు..

2 లక్షల గంబూసియా చేప పిల్లలు


గంబుసియా చేప పిల్లలు వదులుతున్న డిఎంహెచ్ఓ రవి

నరసరావుపేట లీగల్, జూలై 31, (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి ఆధ్వర్యంలో పొన్నూరు మండలం నిడుబ్రోలు మత్స్య క్షేత్రం నుంచి తెచ్చిన 2 లక్షల గంబూసియా చేప పిల్లలను జిల్లాలోని అన్ని సబ్ యూనిట్లకు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం నరసరావుపేటలోని వల్లభ చెరువు లో గంబూసియా చేప పిల్లలను డీఎంహెచ్ఓ రవి స్వయంగా వదిలారు. ఈ దోమలు ఒకసారి 100 నుంచి 150 వరకు గుడ్లు పెడతాయని, అవి లార్వా దశ ప్యూపా దశ నుంచి దోమగా మారటానికి 7 నుంచి పది రోజులు పడతాయని తెలిపారు. ఈ గంబూసియా చేపలు దోమల లార్వాలను ఆహారంగా తీసుకుంటాయని, తద్వారా దోమల ఉత్పత్తిని తగ్గిస్తాయని ఆరోగ్యశాఖాధికారి వివరించారు. ఈ చేప పిల్లలను బావుల్లో, చెరువులలో నీరు ఎక్కువ కాలం నిల్వ ఉండే ప్రదేశాల్లో వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సబ్ యూనిట్ అధికారుల ద్వారా పంపిణీ చేసి నీళ్లలో వదిలారు. సబ్ యూనిట్ అధికారి కుంచాల శ్రీనివాసరావు ఏఎంఓ వెంకటేశ్వర్లు సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర రోడ్లు రవాణా శాఖ మంత్రిని కలిసిన ఎంపీ తెన్నేటి



కేంద్ర మంత్రి నితిన్ జైరాం గడ్కరికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : లోకసభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ కేంద్ర రోడ్లు రవాణా, హైవే శాఖ మంత్రి నితిన్‌జైరాంగడ్కరీతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి బాపట్ల పార్లమెంట్ ప్రధాన కేంద్రం బాపట్ల పట్టణం వరకు ఉన్న రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని, ఎన్‌హెచ్ 2016 నాలుగు లైన్‌లు, గుంటూరు-నిజాంపట్నం పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు వేగవంతం అయ్యేలా చూడాలని వినతిపత్రం సమర్పించారు. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాలన్ని పరిశీలిస్తానని హామీనివ్వటం జరిగిందని ఎంపీ తెలిపారు.

ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్లు, సభ్యులు

బాపట్లరూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం నందిరాజుతోట, కంకటపాలెం, చెరువుజమ్ములపాలెం గ్రామాలలోని ప్రాథమిక సహకార సొసైటీకి నూతనంగా ఎంపికైన చైర్మన్‌లు, సభ్యులతో గురువారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రమాణస్వీకారం చేయించారు. నందిరాజుతోట ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్‌గా తాతా హరిశ్చంద్రప్రసాద్, కంకటపాలెం ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్‌గా నక్కల వీరరాఘవయ్య, చెరువుజమ్ములపాలెం ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్‌గా చెన్నుపాటి కిషోర్, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



నందిరాజుతోట ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్‌తో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

ప్లాస్టిక్ అనర్థాలపై దుకాణ యజమానుదారులకు అవగాహన



దుకాణ యజమానులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ రఘునాథరెడ్డి

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ వల్లే కలిగే అనర్థాలు గురించి పట్టణంలోని దుకాణ యజమానులకు బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి గురువారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. స్వయంగా ఆయనే దుకాణాలను సందర్శించి ప్లాస్టిక్ కలిగించే అనర్థాలను ప్రజలకు వివరించాలని యజమానులను కోరారు. ప్రతి దుకాణం వద్ద ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌లు ఇవ్వబడవు, ప్లాస్టిక్ అమ్మకాలు లేవు అనే బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణ ప్రజలు కూడా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను స్వచ్ఛందంగా నిషేధించి జనపనార సంచులను లేదా, క్లాత్ సంచులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణలో తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. పట్టణ పరిధిలోని స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ ప్లాస్టిక్ నిషేధంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు సయ్యద్ నజీర్, సీహెచ్ కరుణ, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం : ఎస్పీ

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని పదవీవిరమణ పొందిన పోలీసులను ఎస్పీ తుషార్‌డూడి కొనియాడారు. పదవీవిరమణ పొందిన ముగ్గురు పోలీసులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గురువారం పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ పూలమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవీవిరమణ పొందటం అభినందనీయమన్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ పొందిన కాటూరి శ్రీనివాసరావు, ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ పొందిన అరవ వెంకటసత్యనారాయణరెడ్డి, భట్టిప్రోలు పోలీసుస్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ పొందిన రావూరి వెంకటశివరెడ్డయ్యలను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, అడ్మిన్ ఆర్‌ఐ షేక్ మౌలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



పదవీవిరమణ పొందిన పోలీసుసిబ్బందితో ఎస్పీ తుషార్‌డూడి

కాళీదాసు జీవితం స్ఫూర్తిదాయకం

● వ్యవసాయ కళాశాల ఇన్‌చార్జి ఏడీ డాక్టర్ ఎస్ఆర్ కోటేశ్వరరావు

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : మాధవపెద్ది కాళీదాసు త్యాగనిరతి, సేవాతత్పరత నేటి తరానికి ఆదర్శప్రాయమని వ్యవసాయ కళాశాల ఇన్‌చార్జి ఏడీ డాక్టర్ ఎస్.ఆర్.కోటేశ్వరరావు అన్నారు. ఫోరంఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డులో ఏర్పాటు చేసిన కాళీదాసు విగ్రహాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. కాళీదాసు నీతి, నిజాయితీ, మనందరికి స్ఫూర్తినిస్తాయని ఆయన వివరించారు. బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దార్ధ మాట్లాడుతూ కాళీదాసు విలువలకు ప్రతిరూపంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ ఎస్ఆర్ మీనా, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు, సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, న్యాయవాది విన్నకోట సత్యప్రసాద్, విశ్రాంత అధ్యాపకులు శ్రీనివాసశర్మ, విజయ్‌కుమార్, చిత్రకారుడు జీవీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కళాశాల ఇన్‌చార్జి ఏడీ డాక్టర్ ఎస్ఆర్ కోటేశ్వరరావు

12వ పీఆర్సీని ప్రకటించాలి : ఫ్యాప్టో

బాపట్ల జూలై 31 (ఆంధ్రజ్యోతి) : 12వ పీఆర్సీని ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బాపట్లలో జరిగిన ఫ్యాప్టో సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ ఎ.శేఖర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తీవ్ర ఆలసత్వాన్ని, నిర్లక్ష్య ధోరణిని అవలంభించటం సరికాదన్నారు. గత పీఆర్‌సీ డీఏ బకాయిలను మంజూరు చేయాలని, విద్యేతర కార్యక్రమాలు అప్పగించరాదని, నూతన పీఆర్‌సిని తక్షణమే ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆగస్టు 2న జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సెక్రటరి పిచ్చయ్య, ఫ్యాప్టో సభ్య సంఘాల బాధ్యులు పీడీ సోషలిజం, వినయ్‌కుమార్, ఎ.శ్రీనివాసరావు, బడుగు శ్రీనివాసరావు, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శులుగా ముందుకు రావాలి

● కలెక్టర్ జె.వెంకటమురళి



సమావేశంలో వ్యాపారస్తులు, ఐటీసీ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : పీ4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శులుగా ముందుకు రావాలని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో గురువారం ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్, గ్రానైట్ మైనింగ్, కట్టింగ్, పాలిషింగ్, చేపలు, రొయ్యల హేచరీలు, చేనేత, రిసార్ట్ యాజమానులు, ఐటీసీ అధికారులతో కలెక్టర్ పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా నమోదుపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరుకుపల్లిలో యానాది కుటుంబాలను దత్తతు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆకుటుంబాలకు 65 వేల రూపాయలు సొంత డబ్బులిచ్చినట్లు ఆయన తెలిపారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ జిల్లాలో 130 రైస్ మిల్లులు ఉన్నాయని, ఆ రైస్‌మిల్లుల్లో సాంకేతిక పరికరాల నిర్వహణకు అకౌంటెంట్‌లకు సిబ్బంది అవసరం ఉందని, రైస్ మిల్లులు ఉన్న ప్రాంతాలలోని బంగారు కుటుంబాల వివరాలు తెలిపిన యెడల వారిలో చదువుకున్న వ్యక్తులకు శిక్షణా తరగతులివ్వటం జరుగుతుందన్నారు. ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ ఛాయిస్ కంపెనీవారు వారి కంపెనీలో 1500 మంది మహిళలకు జీవనోపాధి కల్పించామని కలెక్టర్‌కు వివరించారు. ఐటీసీ అధికారులు వారి సంస్థ యజమాన్యంతో చర్చించి బంగారు కుటుంబాల దత్తతుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్‌గౌడ్, సీపీవో షాలెంరాజు, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాసరావు, పర్యాటకశాఖాధికారి నాగిరెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించటమే లక్ష్యం

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : రైతులకు లాభసాటి వ్యవసాయం, వారి జీవనప్రమాణాలు పెరిగేలా గిట్టుబాటు ధరలు కల్పించటమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలపటం జరిగిందని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. అన్నదాత సుఖీభావ అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో అమరావతి నుంచి గురువారం నిర్వహించిన వీక్షణా సమావేశంలో బాపట్ల జిల్లా నుంచి కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. ఆగస్టు 2న అన్నదాతసుఖీభవ కింద రైతులకు నగదు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. తాగు, సాగునీటి చెరవులన్నిటిని సమృద్ధిగా జలాలతో నింపాలన్నారు. వాటిపై నిర్వహణ, పర్యవేక్షణ ఉంటే సుస్థిర వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి సంయుక్త కలెక్టర్, డీఆర్‌వో జి.గంగాధర్‌గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, సీపీవో షాలెంరాజు, వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు : కలెక్టర్

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : ఏడాదైన ఎక్కడవక్కడే ! అటు సదస్సులు...ఇటు కుప్పలుగా రెవెన్యూ అర్జీలు, ఏడాదిపాలన దాటినా కొలిక్కిరాని రెవెన్యూ సమస్యలు అనే శీర్షికన గురువారం 'ఆంధ్రజ్యోతి' ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సెల్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టి అధికారుల పనితీరు, కంప్యూటర్‌లోని ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఫిర్యాదుదారులకు స్వయంగా కలెక్టర్ ఫోన్ చేసి మీరిచ్చిన ఫిర్యాదు పరిష్కారమైందా? వారి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని, అధికారుల పనితీరులో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టిసారించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే పీజీఆర్ఎస్ సమర్థవంతంగా, పారదర్శకంగా పనిచేయాలన్నారు.



రికార్డులను ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి

కోడి పందాలపై నిఘా

కొల్లూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : కోడి పందాలపై నిఘా పెట్టినట్లు ఎస్ఐ అమర్‌వర్ధన్ గురువారం తెలిపారు. 'జోరుగా కోడి పందాలు' అనే శీర్షికపై పోలీసులు స్పందించి లంక గ్రామాల్లో తెల్లవారుజామున 6 గంటలకు జూదరులు, కోడి పందాల స్థావరాలను గుర్తించేందుకు ఎస్ఐ అమర్‌వర్ధన్ సిబ్బందితో పర్యటించారు. జూదరుల గురించి గ్రామాల్లో వాకబు చేశారు. జూద కార్యకలాపాలపై పూర్తి స్థాయి దృష్టి సారించి కోడి పందాలు, పేకాటను నిలువరిస్తామని ఎస్ఐ పేర్కొన్నారు. పోలీసుల పర్యటనతో కోడి పందాలు వేసేందుకు వెళ్లిన జూదరులు వెనుదిరిగి వచ్చినట్లుగా సమాచారం.

విశ్వవిఖ్యాత గాయకుడు మహమ్మద్ రఫీ

బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : మహమ్మద్ రఫీ విశ్వవిఖ్యాతగాయకుడని, గానం గంధర్వమని, వారి స్వరం భగవంతుడు ప్రసాదించిన వరమని కవిభావానికి, నటుని హావభావాలకు అనుగుణంగా పాడేవారని సాహితిభారతి కోశాధికారి ఆదం షఫి అన్నారు. గురువారం మహమ్మద్ రఫీ 45వ వర్ధంతి సభలో సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, ప్రజాకవి డాక్టర్ ఎస్.శ్రీనివాస్, దగ్గుమల్లి శామ్యూల్ పాల్గొని మాట్లాడుతూ మహమ్మద్ రఫీ 26 బాషల్లో దాదాపు 7,500 పైచిలుకు పాటలు పాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి మాల్యాద్రిరావు, కామరాజు కాళీదాసు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు రఫీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

భూ రీసర్వేపై తహసీల్దార్ సమీక్ష

వేమూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుచ్చెళ్లపాడు గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీసర్వేపై గురువారం తహసీల్దార్ సుశీల సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి రైతులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు హాజరయ్యారు. తహసీల్దార్ ఇంతవరకు జరిగిన సర్వేపై నివేదికలు పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, సర్వే ద్వారా ఎవరికైనా ఇబ్బందులు ఏర్పడిన వారంలోగా వాటిని లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే తక్షణం పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో డీటీ రవీంద్ర, మండల సర్వేయర్ ఆలీ, వీఆర్వో శివ, రైతులు పాల్గొన్నారు.

రేపు దివ్యాంగులకు మెడికల్ క్యాంప్

కర్లపాలెం, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో ఆగస్టు 2వ తేదీ ఉదయం 10 గంటలకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో అలెంకో సంస్థవారిచే మెడికల్ అసెస్‌మెంట్ క్యాంప్ నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంప్‌లో 18 సంవత్సరాలలోపు దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉపకరణాలు అందించటం జరుగుతుందన్నారు. వివరాలకు భవిత స్కూల్ టీచర్ ఎస్.లక్ష్మీప్రసన్న, సెల్‌నెంబరు 8106865489, 9963179330ను సంప్రదించాలని తెలియజేశారు.

కర్లపాలెం ఎస్ఐ రవీంద్రకు ఘనసత్కారం

కర్లపాలెం, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం పోలీసుస్టేషన్ ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపికైన సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కర్లపాలెం చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు, రెడ్‌క్రాస్ సభ్యులు గురువారం కర్లపాలెం ఎస్ఐ రవీంద్రను ఘనంగా సత్కరించారు. పోలీసురావు మాట్లాడుతూ శాంతియుతమైన సమాజం, ఆరోగ్యవంతమైన సమాజానికి రెడ్‌క్రాస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఎం.పరమానందకుమార్, పి.ధనుంజయరావు, బి.రాజేష్ పాల్గొన్నారు.

నేడు వేమూరులో జాబ్‌మేళా

వేమూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉపాధి కార్యాలయం సిడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రణయ్ తెలిపారు. వివరాలకు సెల్ : 8008863095లో సంప్రదించాలన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించండి

● సమస్యలు ఏకరువు పెట్టిన దళితవాడ మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్, తహసీల్దార్

వేమూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : తాము నివసించే ప్రాంతంలో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు వేశారే కానీ కాల్వలు నిర్మించని కారణంగా మురుగునీరు స్తంభించి అపరిశుభ్ర వాతావరణం నెలకొందని దళితవాడకు చెందిన మహిళలు ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సమస్యలు ఏకరువు పెట్టారు. మండలంలోని కుచ్చెళ్లపాడు దళితవాడలో గురువారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దళిత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు విన్నవించుకున్నారు. స్పందించిన సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య, తహసీల్దార్ సుశీల మాట్లాడుతూ, దళితవాడలో సమస్యలపై ప్రత్యేక సర్వే అనంతరం అవసరమైన వనరులను గుర్తించిన అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు సహకారంతో నిధులు కేటాయింపునకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో డీటీ రవీంద్ర, వీఆర్వో శివ, గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● అమృతలూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో అందరూ సమానమేనని తహసీల్దార్ కూచిపూడి నెహ్రూబాబు అన్నారు. కెజిపాలెంలో గురువారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కులవివక్ష ఎక్కడా చూపరాదన్నారు. అందరిపట్ల గౌరవం కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మౌనిక, స్థానిక సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

● బాపట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు పౌరహక్కుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలని బాపట్ల తహసీల్దార్ షేక్ సలీమా అన్నారు. బాపట్ల మండలం చెంగ్రాయుడుతోటలో గల పురపాలక సంఘ పాఠశాల ఆవరణలో సివిల్ రైట్స్‌డే సందర్భంగా గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పలు చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సహకార రంగం ద్వారా రైతులకు సహకారం



ఎరువుల అమ్మకం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజయబాబు

వేమూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో సహకార రంగం ద్వారా రైతులకు అనేక విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అన్నారు. చావలిలో వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల అమ్మకం కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. జగన్ ప్రభుత్వంలో సహకార రంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. వేమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు ఊసా రాజేష్, పెరవలి సంఘం అధ్యక్షుడు ఉక్కుర్తి నాగయ్య, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దండే వెంకటసుబ్బారావు, సంఘం డైరెక్టర్లు గవిని లక్ష్మీదుర్గ శ్రీనివాసరావు, సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, తెలుగు రైతు సంఘం నాయకులు బండారు సూరిబాబు, దాశరధి, సంఘం కార్యదర్శి శామ్యూల్, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు సహకరిస్తాం

● యార్డు చైర్‌పర్సన్ పూర్ణకుమారి



రికార్డులు పరిశీలిస్తున్న చైర్మన్ పూర్ణకుమారి

వేమూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని రైతులకు డీసీఎంఎస్ ద్వారా ఎరువులు విక్రయ కేంద్రాల ఏర్పాటుకు సహకరిస్తామని యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి అన్నారు. గురువారం ఆమె యార్డు సిబ్బందితో పరిపాలన నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. భట్టిప్రోలుకు చెందిన కొందరు రైతులు తమకు సౌకర్యంగా ఎరువుల విక్రయ కేంద్రాల పాయింట్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు స్పందించిన చైర్మన్ డీసీఎంఎస్ అధికారులకు సిఫారసు చేసి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యార్డు కార్యదర్శి ఆంజనేయసింగ్‌తో మాట్లాడుతూ, వరద ఉధృతి పెరిగితే లంక ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించే అవకాశం ఉందని, భట్టిప్రోలు సబ్ యార్డు ప్రాంగణంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు వైద్యసేవలు, ఉపకరణాలు

● సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ జ్యోత్స్న

కొల్లూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు భవిత కేంద్రం ద్వారా వైద్య సేవలతో పాటు ఉచిత ఉపకరణాలు అందిస్తున్నట్లు సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ ఎం.జ్యోత్స్న అన్నారు. కొల్లూరులోని బీఎఫ్ఎస్ పాఠశాలలో సమగ్ర శిక్ష, అలింకో సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి 195 మంది దివ్యాంగుల తల్లిదండ్రులు వారి పిల్లలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి కావాల్సిన ఉపకరణాలను అందిస్తామన్నారు. శిబిరంలో ఎంఈవోలు రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

● రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి అనగాని



సింగపూర్ నుంచి వచ్చిన సీఎం చంద్రబాబుకి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న మంత్రి సత్యప్రసాద్

రేపల్లె, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సింగపూర్‌నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి గురువారం పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం రాష్ట్రానికి మేలు చేయాలి, అభివృద్ధి చెందాలనే తపనతో చంద్రబాబు ముందుకు వెళుతున్నారన్నారు. సింగపూర్‌లో క్షణం తీరిక లేకుండా నాలుగురోజుల పాటు అయా కంపెనీల ప్రతినిధులతో చర్చించి పెట్టుబడులు పెట్టే విధంగా చేశారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమికొట్టారన్నారు. ప్రజల్లో విపరీతమైన ఆదరాభిమానం కూటమి ప్రభుత్వానికి రావటంతో చూసి తట్టుకోలేక వైసీపీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

భట్టిప్రోలు (కొల్లూరు), జూలై 31 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వెల్లటూరు గ్రామానికి చెందిన ఐదుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గురువారం అందజేశారు. సీఎంఆర్ఎఫ్ కార్యాలయం నుంచి వచ్చిన చెక్కులను గుంటూరు క్యాంపు కార్యాలయంలో సమ్మెట నరేష్‌కు రూ.54,295, అమ్ముల ఆరాధ్యకు రూ.41,773, తానం మెర్సీరాణికి రూ.30,786, పడమట కిషోర్‌కు రూ.27,941, తోట కృష్ణకుమారికి రూ.25 వేలు మంజూరైన మొత్తాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

నేడు భట్టిప్రోలు మండలంలో ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

భట్టిప్రోలు (కొల్లూరు), జూలై 31 (ఆంధ్రజ్యోతి) : భట్టిప్రోలు మండలంలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శుక్రవారం పర్యటించనున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా గురువారం తెలిపారు. నూతన పింఛన్లు టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం రూ.10.75 కోట్లతో నూతనంగా నిర్మించిన అండర్ టన్నెల్ కమ్ బ్రిడ్జిని మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ప్రారంభించనున్నారు. సూరేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కూడా ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొంటారు.

నేడు కోడిపర్రులో పర్యటించనున్న ఎమ్మెల్యే

వేమూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కోడిపర్రు గ్రామంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పర్యటిస్తారని క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొంటారని గ్రామస్థులతో చర్చించి అభివృద్ధి, సంక్షేమంపై ప్రణాళిక రూపొందించేందుకు నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు.

తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్



పెనుమూడి కృష్ణానదిని పరిశీలిస్తున్న తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు

రేపల్లె, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదికి వరదనీరు రావటంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెనుమూడి వద్ద కృష్ణానది వరద ఉధృతిని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానదికి 8 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వదిలితే ప్రమాదం ఉంటుందని, ప్రస్తుతం 3 లక్షల క్యూసెక్కుల నీరే విడుదల చేయటంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. వరద ఉధృతి పెరిగితే కృష్ణా కరకట్ట వెంట ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

శక్తి యాప్‌పై విద్యార్థినులకు అవగాహన

కొల్లూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : శక్తి యాప్ రక్షణ కవచంలా పని చేస్తుందని ఆ యాప్ గురించి ఎస్ఐ అమర్‌వర్ధన్ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కొల్లూరులోని చైతన్య విద్యావిహార్ విద్యా సంస్థలో శక్తి టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ అమర్‌వర్ధన్ శక్తి యాప్ ప్రాముఖ్యత, ఉపయోగించే విధానాలపై బాలికలకు పూర్తి స్థాయిలో గురువారం అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ పావులూరి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ ఉషారాణిలు శక్తి యాప్ అవగాహన కార్యక్రమం బాలికలకు ఎంతో ఉపయోగకరమని ఎస్ఐని అభినందించారు.

జడ్పీహెచ్ఎస్‌లో సోలార్ ప్రాజెక్టు వర్క్

భట్టిప్రోలు (కొల్లూరు), జూలై 31 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వెల్లటూరు జిల్లా పరిషత్ పాఠశాలలో సౌర కుటుంబంలో సూర్యుడు, గ్రహాల పని తీరును విద్యార్థులు కళ్లకు కట్టినట్లు వివరించారు. విద్యార్థుల సమష్టి కృషి, సహకార భావంతో రూపొందించిన సౌర కుటుంబం ప్రాజెక్టు వర్క్ వారి సృజనాత్మకతకు అద్దం పట్టిందని హెచ్ఎం అరుణకుమారి అన్నారు. ప్రాజెక్టు వర్క్ విజయవంతం కావడానికి శిక్షణ ఇచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు గుర్రం మురళీమోహన్‌ను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. సహ ఉపాధ్యాయులు నక్కా వెంకటేశ్వర్లు, ఎస్టేట్‌బాబు, శివరామకృష్ణ, కుటుంబరావు, వెంకటస్వామి, శైలజ, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాలే బిడ్డకు.. మొదటి వ్యాక్సిన్!

● నేటి నుంచి తల్లి పాల వారోత్సవాలు ● బిడ్డకు తొలి పోషణను తల్లికి గుర్తుచేయడమే ముఖ్య ఉద్దేశం

సత్తెనపల్లి/గుంటూరు మెడికల్ జూలై 31(ఆంధ్రజ్యోతి): అవగాహన రాహిత్యం వల్ల చాలా మంది తల్లులు.. తల్లి పాల ప్రాముఖ్యతను గుర్తించ లేక పోతున్నారు. దీనికి కుటుంబ సభ్యుల సహకారం, డాక్టర్ల సలహాలు, నర్సింగ్ కేర్ అవసరం. గర్భధారణ, ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలకు గురికాకుండా.. జాగ్రత్తలు తీసుకోవడంతో బ్రెస్ట్ ఫీడింగ్‌పై అపోహలను దూరం చేయడమే తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని.. ప్రభుత్వం ఏటా ఆగస్టు మొదటి వారం 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోంది. డబ్ల్యూహెచ్‌వో అంచనాల ప్రకారం ఆరు నెలల వరకు బిడ్డకు తల్లి పాలు ఇవ్వాలి. వీలైతే రెండు సంవత్సరాల వరకు పాలు ఇవ్వడం వల్ల ఆనందకరమైన అనుభూతి తల్లి బిడ్డల మధ్య పెరిగి.. సెక్యూరిటీ ఫీలింగ్ కలుగుతుంది. తల్లి పాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన తేలికపాటి జీర్ణమయ్యే పోషకాల నుంచి వారి శారీరక, మానసిక అవసరాలకు తగినట్టుగా మారుతూ ఉంటుంది. బిడ్డకు అవసరమైన తొలి పోషణ, రక్షణకు తల్లి బాధ్యతను గుర్తుచేయడమే తల్లి పాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం.

ఏటా 12లక్షల మంది పిల్లల మరణం

ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచంలో వివిధ జబ్బుల బారిన పడి ఏటా 12 లక్షల మంది శిశువులు మరణిస్తున్నారు. పిల్లలకు తల్లిపాలు లభించక పోవడమే ఈ మరణాలకు ప్రధాన కారణమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దేశంలో 1992లో శిశు ఆహార చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఇది 1993 ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. శిశు ఆహార నియంత్రణ చట్టం అమల్లోకి వచ్చిన ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా తల్లిపాల ప్రోత్సాహక వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది వరల్డ్ ఎలయన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ నెట్‌వర్క్ (వాబా) "తల్లిపాలు ఇవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వండి.. స్థిరమైన మద్దతు వ్యవస్థలను సృష్టించండి." అనే నినాదం ఇచ్చింది.

చాలామంది తల్లులు తమ పిల్లలకు సరిపడా పాలు ఇవ్వలేక పోతున్నామని మదనపడుతుంటారు. కారణం అనారోగ్య సమస్యలు, ఒత్తిడి, ప్రసవం తరువాత అలసి పోవడం, నీరసంతో ఎక్కువగా నిద్రపోవడం, సరైన ఆహారం తీసుకోక పోవడం, పత్యం ఉండటం పలు కారణాలు. మాత్రలు, మందులు వాడటం కంటే ఆరోగ్యకరమైన సమతుల ఆహారం తీసుకోవడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి. శిశువుకు తల్లి పాలు మాత్రమే ఇవ్వడాన్ని ఐబీఎస్ ఫీడింగ్ అంటారు. దీంతో రొమ్ము, అండాశయ క్యాన్సర్, మధుమేహం, గుండె, రక్తనాళాల వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. శిశువు ప్రతి రెండు, మూడు గంటలకు పాలు తాగుతుందని పేర్కొంటున్నారు.

శిశు మైత్రి ఆసుపత్రులు

దేశంలో తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించేందుకు 1991లో దేశంలో బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (బీపీఎన్ఐ) అనే స్వచ్ఛంధ సంస్థ ఏర్పడింది. తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఈ సంస్థ పది మార్గదర్శకాలను రూపొందించింది. ఈ సూత్రాలను విజయవంతంగా అమలు చేసే ఆసుపత్రులకు శిశు మైత్రి ఆసుపత్రులు (బేబీ ఫ్రెండ్లీ హాస్పిటల్స్)గా గుర్తింపు ఇస్తారు.

పోషకాలు అందిస్తాయి



తల్లి పాలు శిశువుకు అవసరమైన పోషకాలను అందించడమే కాకుండా వారి పెరుగుదలకు, అభివృద్ధికి కీలకం. తల్లి పాలల్లో లాక్టోజ్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. నార్మల్ డెలివరీ అయిన అరగంట లోపు, సీజేరియన్ అయిన నాలుగు గంటలలోపు వీలైనంత త్వరగా బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ప్రారంభించాలి. చాలా మందిలో బిడ్డ పుట్టిన వెంటనే కొన్ని చుక్కల నుంచి పది మిల్లీ లీటర్ల పసుపు పచ్చని ముర్రు పాలు పడతాయి. వీటిలో శిశువుకు కావాల్సిన ఇమ్యూనిటీని పెంపొందించే యాంటీబాడీస్ ఉంటాయి.

- డాక్టర్ బి.అరుణ, గైనకాలజిస్టు, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి

వారం రోజులు పట్టవచ్చు



తల్లి బిడ్డకు పాలు ఇచ్చే ప్రక్రియలో ఒకటి నుంచి ఏడు రోజులు పట్ట వచ్చు. దీనికి కంగారు పడాల్సిన అవసరం లేదు. ప్రసవానికి మూడు నెలల ముందే శిశువుకు ఏ విధంగా ఎన్నిసార్లు ఎలా పాలు పట్టాలి, ఎన్ని సార్లు మల, మూత్ర విసర్జన చేస్తారు? పిల్లలు ఎక్కువ సేపు నిద్రపోవడం, ఎలా తాగాలో శిశువుకు తెలియక పోవడం అనే అంశాలపై కౌన్సెలింగ్ తీసుకోవడం అన్ని విధాలా మంచిది. బ్రెస్ట్ ఫీడింగ్ టెక్నిక్స్ ఓర్పు, నేర్పుతో తెలుసుకోవడం చాలా అవసరం.

- డాక్టర్ లక్ష్మణరావు, చిన్న పిల్లల వైద్యులు, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి

తల్లిపాలే బిడ్డకు మొదటి వ్యాక్సిన్



తల్లి పాల వారోత్సవాలను నిర్వహిస్తున్నాం. పిల్లల భవిష్యత్ ఆశాజనకంగా ఉండాలంటే తల్లి పాలు తాపించడం, చాలా ముఖ్యం. ఈ వారం రోజులు అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది తల్లి పాల ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో అవగాహన కల్పిస్తారు. తల్లిపాలు శిశువుల పెరుగుదలకు, అభివృద్ధికి కీలకం. తల్లిపాలను రక్షించడం అనేది ఉమ్మడి బాధ్యత. పుట్టిన బిడ్డకు తల్లి పాలే మొదటి వ్యాక్సిన్.

- ఎం.ఉమాదేవి, ఐసీడీఎస్ పీడీ, పల్నాడు జిల్లా

మ్యాజిక్ డ్రెయిన్స్‌పై దృష్టిపెట్టండి



శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రతిపాటి, కమిషనర్ కృష్ణ తేజకు స్థానికుల స్వాగతం

● కొలకలూరు పారిశుధ్యానికి ప్రత్యేక చర్యలు

● పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ

తెనాలి రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామాన్ని స్వచ్ఛత వైపు నడిపిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రజలు జీవించేలా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు. గుంటూరు జిల్లా కొలకలూరు గ్రామంలో గురువారం అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామంలో పారిశుధ్యంపై రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం మెగా డ్రైవ్ చేపట్టారు. గ్రామంలోని పారిశుధ్యం అధ్వానంగా ఉండటాన్ని స్థానికుల నుంచి తెలుసుకున్న మంత్రి.. శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ గ్రామంలో అధికారులతో కలిసి పర్యటించారు. బీసీ కాలనీలో డ్రెయిన్ల దుస్థితిని చూసి, అధికారులకు తగు సూచనలు చేశారు. కాలనీలో మ్యాజిక్ డ్రెయిన్లు(భూమిలో నీరు ఇంకిపోయేలా) నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. తొలుత 200 నుంచి 300 మీటర్ల వరకూ మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేసి నీరు ఇంకుతున్న విధానాన్ని గమనించాలని సూచించారు. ఇది విజయవంతమైతే గ్రామంలో ఈ విధానం ఏర్పాటుకు.. నిధులు అంచనా వేయాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో.. గ్రామ జనాభా, ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను వంటివాటిని తనిఖీ చేశారు. గ్రామంలో వందలాది దుకాణాలుండగా కొన్నింటికే ట్రేడ్ లెసెన్స్‌లు విధించడాన్ని గుర్తించారు. పూర్తి స్థాయిలో వ్యాపారులు లైసెన్సులు తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నూతన గృహాలకు వారం రోజుల్లోగా పన్ను వసూలు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో వైవీడీ ప్రసాద్‌ను ఆదేశించారు. గ్రామంలో తడిచెత్త, పొడి చెత్త వేరుచేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. స్వర్ణ పంచాయతీగా గ్రామాన్ని తీర్చిదిద్దడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని.. అతి స్వల్పకాలంలోనే డ్రెయిన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు కమిషనర్ కృష్ణ తేజ పేర్కొన్నారు. ఈజీఎస్ (ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్) డైరెక్టర్ షణ్ముఖం, అడిషనల్ కమిషనర్ శివప్రసాద్, డీపీవో నాగ సాయికుమార్, డ్వామా పీడీ శంకర్, గ్రామ సర్పంచ్ చొప్పర ప్రీతి, ఎంపీడీవో అత్తోట దీప్తి, మంత్రి మనోహర్ కార్యాలయ అధికారులు ఏసురత్నం, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

చిలకలూరిపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నాడు-నేడు పేరుతో గత పాలకులు విద్యా రంగాన్ని భ్రష్టుపట్టిస్తే, రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతో మంత్రి లోకేశ్ విద్యా శాఖ బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్‌లో రూ.50 లక్షల ఎంపీ నిధులతో మూడు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజతో కలిసి శంకుస్థాపన చేశారు. రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ ఇందు కోసం ఎంపీ నిధులను కేటాయించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను ప్రత్తిపాటి, కృష్ణతేజ పరిశీలించి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్ష కార్యదర్శులు తేళ్ల సుబ్బారావు, మైలవరపు శివానందకుమార్, బేతంచర్ల కోటేశ్వరరావు, తేలప్రోలు వీరయ్య చౌదరి, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి దీపం-2
ఉచిత సిలిండర్ల బుకింగ్స్ ప్రారంభం

● ఏప్రిల్ - జూలై వరకు 10.94 లక్షల మందికి సబ్సిడీ విడుదల

● రూ. 89.57 కోట్ల నగదు బ్యాంకు ఖాతాల్లో జమ



గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): దీపం-2 వంట గ్యాస్ ఉచిత రీఫిల్ సిలిండర్ మూడో విడత బుకింగ్స్ శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా గతేడాది దీపావళి పండగ నుంచి ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఏడాదికి మూడు వంట గ్యాస్ రీఫిల్ సిలిండర్ల చార్జీలను ప్రభుత్వం సబ్సిడీ కింద జమ చేస్తుంది. ఇప్పటికే రెండు విడతల సబ్సిడీ అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అయ్యాయి. రెండో విడతలో కొంత ఆలస్యమైనప్పటికీ అర్హుల్లో కొద్దిమందికి మినహా అందరికి సబ్సిడీ నగదు జమ జరిగింది. దీంతో నేటి నుంచి మూడో విడత లబ్ధి పొందేందుకు లబ్ధిదారులు రీఫిల్ సిలిండర్ల బుకింగ్‌లకు సిద్ధమయ్యారు.

● గుంటూరు జిల్లాలో ఏప్రిల్ మొదలుకొని జూలై నెలాఖరు వరకు 3,95,775 రీఫిల్ సిలిండర్ల డెలివరీలు లబ్ధిదారులకు జరిగాయి. ఇందులో 3,78,562 మందికి సబ్సిడీ నగదు కింద రూ. 32,20,51,966 విడుదల చేసింది. బ్యాంకు ఖాతాలు సవ్యంగా ఉన్న 3,78,161 మందికి రూ. 32,17,08,233 నగదు జమ జరిగింది.

● పల్నాడు జిల్లాలో 4,08,835 రీఫిల్ సిలిండర్ల డెలివరీలు జరిగాయి. ఇందులో 3,91,853 మందికి రూ. 33,49,93,519 నగదుని ప్రభుత్వం విడుదల చేసింది. కాగా 3,91,306 మందికి రూ. 33,45,24,857 నగదు జమ చేశారు.

● బాపట్ల జిల్లాలో 2,90,137 రీఫిల్ సిలిండర్లను గ్యాస్ కంపెనీలు డెలివరీ చేశాయి. ఇందులో 2,80,328 మందికి రూ.23,88,87,256 నగదుని ప్రభుత్వం విడుదల చేసింది. అన్ని సవ్యంగా ఉన్న 2,79,803 మందికి రూ. 23,84,36,666 నగదు జమ చేయడం పూర్తి అయింది.

సిలిండర్ ధర పెరిగినా..

కేంద్ర ప్రభుత్వం గత నాలుగు నెలల వ్యవధిలో వంట గ్యాస్ రీఫిల్ సిలిండర్ ధరని పెంచింది. దీంతో రూ. 827.50 నుంచి రూ. 877.50లకు సిలిండర్ ధర పెరిగింది. ఇలా రీఫిల్ సిలిండర్ ధర పెరగడం వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా రూ. 5.47 కోట్ల భారం ప్రభుత్వంపై పడింది. అయినప్పటికీ ఎలాంటి కోతలు పెట్టకుండా ప్రతి ఒక్కరికి ఆ నగదుని ప్రభుత్వం జమ చేయడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కాగా నేటికీ కొంతమంది తమ బ్యాంకు ఖాతాలను ఎన్‌పీసీఐకి సరిగా లింకు చేయించుకోలేదు. అలాంటి లబ్ధిదారులకు నగదు జమ కావడం లేదు. ఆయా బ్యాంకులకు వెళ్లి లబ్ధిదారులు ఎన్‌పీసీఐకి లింకు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ముగ్గురు దొంగలు..మహా ముదుర్లు



నిందితులతో వెస్ట్ డీఎస్పీ అరవింద్, సీఐ గంగా వెంకటేశ్వర్లు, సిబ్బంది

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని గృహాల్లో దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు. నల్లచెరువు 9వ లైన్‌లో ఉంటున్న ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకీ, అతని అన్న తమ్మిశెట్టి మణికంఠ, నల్గొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి మండలం రంగారెడ్డిగూడేనికి చెందిన ఊరడి జనార్దన్ అలియాస్ జానీ అనే ముగ్గురు స్నేహితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.25 లక్షల విలువైన రెండు కార్లు, ఆటో, టీవీ, 104 అమెరికా డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో వెస్ట్ డీఎస్పీ అరవింద్, సీఐ గంగా వెంకటేశ్వర్లు నిందితులను మీడియా ఎదుట హాజరపరిచి, వివరాలు వెల్లడించారు. డీఎస్పీ వివరాల మేరకు.. ముగ్గురు దొంగలు బృందంగా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో అక్కడి పోలీసులు ఈ ముగ్గురుని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. నిందితులు జూన్ 23న అనకాపల్లి సబ్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ మరుసటి రోజు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, అన్న మణికంఠ, జనార్దన్, ఉప్పాల సురేష్ అనే నలుగురు కలిసి పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ నగర్ నాలుగో లైన్‌లోని బాలాజీ ప్రొడక్ట్స్ కార్యాలయంలో చోరీకి పాల్పడ్డారు. లక్ష రూపాయల నగదు, 104 అమెరికా డాలర్లు దొంగిలించారు. ఈ నెల 12న నగరంలోని అమరావతి రోడ్డులో గల నగరాలులో ఓ ట్రావెల్స్ వద్దకు వెళ్లి.. ట్రయల్ రన్ పేరుతో కారుని తీసుకుని ఉడాయించారు. ఈ నెల 18న బాపట్ల జిల్లా ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంటిలో చోరీ చేసి టీవీ, రోల్డ్ గోల్డ్ గాజులు అపహరించుకుపోయారు. పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసులో ఎస్సై టి.సుబ్బారావు, ఏఎస్సై ఎం.అంతోని, హెడ్ కానిస్టేబుల్ కె.కోటేశ్వరరావు, కానిస్టేబుల్ వై.మాణిక్యరావు ముందస్తు సమాచారం మేరకు బుధవారం వై జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆటోలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. తమ దొంగతనాలను వెల్లడించారు. నిందితులను అరెస్టు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

సునామీ సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్



వర్చువల్‌గా మాక్ ఎక్సర్‌సైజ్‌ను పర్యవేక్షిస్తున్న అధికారులు

తాడేపల్లి (కుంచనపల్లి), జూలై 31 (ఆంధ్రజ్యోతి): జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ), ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఐఎన్‌సీవోఐఎస్), ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీ ఎంఏ) సంయుక్త ఆధ్వర్యంలో సునామీ సన్నద్ధతపై గురవారం మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. 12 కోస్తా జిల్లాల్లోని ప్రభావిత మండల, గ్రామ స్థాయి అధికారులతో గురువారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయం నుంచి ఈ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్ ఎన్‌డీఎంఏ సెక్రటరీ, సభ్యులు, ఇన్‌కోయిస్ అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్ మాట్లాడుతూ సునామీ తుపాను పట్ల అధికారులు సంసిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఈస్ట్ కోస్ట్ రాష్ట్రాలలో సునామీ సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించిందన్నారు. ఎస్‌వోపీ అమలు చేయడం అందుబాటులోని వనరులు, సౌకర్యాలు, సాంకేతికతను ముందుగానే తెలుసుకోవడం ద్వారా ప్రమాద స్థాయి తగ్గించుకోవచ్చన్నారు. సునామీ సంభవించినప్పుడు సమర్థంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి అధికారులుకు ఈ డ్రిల్ ఉపయోగ పడుతుందన్నారు. సునామీ, తుపానుల సమయంలో ఆహారం, నీరు పునరావాసం, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలు ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు వివరించారు. సేఫ్ రూట్ మ్యాప్, పవర్ బ్యాకప్ వంటి సదుపాయాలు సునామీ ప్రణాళికలను వివరించగా, మిగతా రాష్ట్రాలు దీన్ని అమలు చేయాలని ఎన్‌డీఎంఏ సెక్రటరీ సూచించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఇన్‌కోయిస్ సునామీ హెచ్చరికలు జారీ చేసిందని.. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జిల్లా అధికారులకు సునామీ హెచ్చరికలు జారీ చేసే విధానం మండల స్థాయి అధికారులకు సమాచారం చేరవేయడం ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసు, ఫైర్, ప్రభుత్వ లైన్ డిపార్టుమెంట్ అధికారులు పాల్గొన్నారు.

పీ4 నీడ్ అసెస్‌మెంట్ సర్వేలో..
అంతా తికమక

● ఏవి పడితే అవి టిక్కులు కొడుతున్న సచివాలయాల సెక్రెటరీలు

● ఆర్థికంగా సహకరించేందుకు ముందుకు రాని దాతలు

● వాళ్లకు ఏవేవో చెప్పి మార్గదర్శులుగా మ్యాపింగ్

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజుల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోన్న పీ4 నీడ్ అసెస్‌మెంట్ సర్వే అంతా గజిబిజి గందరగోళంగా మారింది. ఇందుకోసం ప్రభుత్వం పంపిన ప్రొఫార్మాతో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి బంగారు కుటుంబాలు, మార్గదర్శులను సర్వే చేస్తున్నారు. హౌస్‌హోల్డ్ నంబరు ఆధారంగా ఈ సర్వే చేపడుతున్నారు. కుటుంబ వార్షికాదాయం, ఆస్తులు ఏమున్నాయో చెప్పమంటున్నారు. అలానే సూపర్ సిక్స్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్‌టీఆర్ భరోస పింఛన్, దీపం(మూడు ఉచిత గ్యాస్‌సిలిండర్లు సంవత్సరానికి), తల్లికి వందనంలో లబ్ధి పొందుతున్నట్లు అయితే వాటిని వివరిస్తున్నారు. ఇక ఆ తర్వాత అసలు సర్వే చేపడుతున్నారు. భవిష్యత్తులో మీ ఆదాయం పెరగడానికి అత్యవసరంగా కావాల్సింది ఏంటని చాంతాండంత జాబితాను చదువుతున్నారు. ఉత్తమ ఉద్యోగ అవకాశాలు రక్షణ కోరుకొంటున్నారా, చిన్న వ్యాపారాల విస్తరణని ఆశిస్తున్నారా, కంప్యూటర్, మార్కెటింగ్, బిజినెస్‌లో వృత్తి నైపుణ్యం అవసరమా, ఉన్నత చదువులకు ఆర్థిక సాయం కోరుకొంటున్నారా, స్కాలర్‌షిప్‌లు రావాలని ఆశిస్తున్నారా అని ప్రశ్నలు సంధిస్తున్నారు. వ్యవసాయ ఆదాయంలో పెరుగుదల కోసం ఎవరైనా ఊతమివ్వాలని కోరుకొంటున్నారా, వ్యాపారాలకు రుణ సదుపాయం కోరుతున్నారా, వ్యక్తిగత/కుటుంబానికి వైద్య సదుపాయం ఆశిస్తున్నారా, క్రీడలు వంటి వాటిల్లో శిక్షణ కావాలా అని చెబుతూ ఏదో ఒకటి ఎంపిక చేసుకోవాలంటున్నారు. అలానే భవిష్యత్తులో ఆదాయం పెంచుకోవడానికి రెండో ముఖ్యమైన అవసరం ఏమి ఉండాలని కోరుతున్నారని ప్రశ్నిస్తూ అందుకు పైన పేర్కొన్న వాటిల్లోనే ఏదో ఒకటి చెప్పాలంటున్నారు. ఆ తర్వాత ఏడాదిలో ఏది అత్యవసరంగా కోరుకొంటున్నారో చెప్పాలని, అలానే ఐదు నుంచి పదేళ్లలో ఇంకా ఎలాంటి సాయం కోరుకొంటున్నారో స్పందించాలని కోరుతున్నారు. అనంతరం మార్గదర్శుల వద్దకు వెళుతున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారుల వద్దకు వెళ్లి పీ4 గురించి వివరిస్తూ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే చాలామంది ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మీరు ఆర్థిక సాయం ఇవ్వాల్సిన అవసరం లేదని, తాము చెప్పేవాటిల్లో సహకరిస్తే చాలని చెప్పి ఒప్పించి మార్గదర్శులుగా మ్యాపింగ్ చేస్తున్నారు. కాగా, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో దాదాపుగా మూడు లక్షల మందికి పైగానే బంగారు కుటుంబాలను జిల్లా అధికార వర్గాలు ఎంపిక చేశాయి. ఇంతమందిని దత్తత తీసుకోవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. ఇందుకోసం వివిధ వర్గాలతో కలెక్టర్లు చర్చలు జరుపుతున్నారు. మార్గదర్శులుగా మ్యాపింగ్ కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే తొలి ఏడాది స్వల్ప లక్ష్యాలను పెట్టుకొని అందులో లోటుపాట్లను సవరించుకొని ముందుకెళితేనే ఎంతో కొంత ఫలితం ఉంటుందని, అలా కాకుండా కేవలం గణాంకాల కోసం పీ4 కొనసాగిస్తే మాత్రం ఆశించిన ఫలితాలు రావడం కష్టమవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఓవరాల్ చాంపియన్స్ 'కడప క్లస్టర్'

●ముగిసిన దక్షిణ భారత నవోదయ విద్యార్థుల యోగా పోటీలు



ఓవరాల్ చాంపియన్‌షిప్ పొందిన కడప క్లస్టర్ విద్యార్థులు

చిలకలూరిపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులపాటు చిలకలూరిపేట మండలం జవహర్ నవోదయ విద్యాలయలో నిర్వహించిన దక్షిణ భారత దేశ స్థాయి విద్యార్థుల యోగా పోటీలు గురువారం ముగిసాయి. కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన 77 నవోదయ విద్యాలయాల విద్యార్థులు 278 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. వివిధ విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీల్లో కడప క్లస్టర్ నవోదయ విద్యార్థులు ఓవరాల్ విన్నర్స్ చాంపియన్‌షిప్ గెలుపొందగా.. కృష్ణా క్లస్టర్ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. వివిధ క్లస్టర్ల నుంచి నవోదయ జాతీయ యోగా పోటీలకు ఎంపికై 21 మంది విద్యార్థులు, 21 మంది విద్యార్థినులను మెడల్స్, సర్టిఫికెట్లతో సత్కరించారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా ముఖ్య వైద్యాధికారి డాక్టర్ బి.రవి పాల్గొని, మాట్లాడుతూ యోగా ఇప్పుడు దేశ విదేశాలలో ఎంతో మందిని ఆకర్షిస్తోందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉత్తమ సాధనం యోగా అని చెప్పారు. విద్యాలయ ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. కాగా ఆగస్టు 28, 29, 30 తేదీల్లో నవోదయ విద్యార్థుల జాతీయ స్థాయి యోగా పోటీలు కూడా మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయాలోనే నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ నరసింహారావు తెలిపారు.



రన్నర్స్ గా నిలిచిన కృష్ణా క్లస్టర్ విద్యార్థులు

కార్మికులకు పెన్షన్ పునరుద్ధరణపై హర్షం

● మంత్రి, ఎమ్మెల్యే, సీఆర్డీఏ కమిషనర్‌కు ధన్యవాదాలు



మందడంలో స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నాయకులు

తుళ్లూరు, జులై 31(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం రాజధాని అమరావతి జీవన భృతి పెన్షన్ రూ. 5 వేలను పారిశుధ్య కార్మికులకు రద్దు చేసింది. కూటమి ప్రభుత్వం జీవో నంబరు 121 ద్వారా పెన్షన్ అమలు చేస్తున్నట్లు ఆర్డర్ ఇచ్చింది. ఆగస్టు 1న పింఛన్ డబ్బులను నేరుగా అందజేయనుంది. ఈ మేరకు గురువారం కార్మికులు స్వీట్లు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యులు తెనాలి శ్రావణ్, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుకు సీఐటీయూ నాయకుడు ఎం.రవి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఐక్యంగా పోరాడి పెన్షన్ అమలు చేయించుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు, అంగన్ వాడీ సిబ్బందికి కూడా పెన్షన్ అమలు చేయడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు, పారిశుధ్య కార్మికులకు, అంగన్‌వాడీలకు, ఆశా వర్కర్లకు అమరావతి జీవన భృతి పెన్షన్ ఎత్తి వేసి దారుణంగా వ్యవహరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆలకించుకొని పెన్షన్ పునరుద్ధరించడం.. ఆనందదాయకమన్నారు. అయితే కొంత మంది పేర్లు సాంకేతిక కారణాలు రీత్యా అర్హత లిస్ట్‌లో లేవని, దీనిపై అధికారులు దృష్టి పెట్టి అటువంటి వారికి వెంటనే పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు నెలకు రూ. 12 వేలు కాకుండా మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న విధంగా జీవో నంబరు 36 ప్రకారం రూ. 21 వేలు జీతం అమలు చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 7 నెలల పెండింగ్ పెన్షన్ కూడా అమలు చేయాలని విన్నవించారు.

లాకౌట్ ప్రకటించిన సింథైట్ యాజమాన్యం

మేదరమెట్ల, జూలై 31(ఆంధ్రజ్యోతి): కోరు అధికంగా వస్తుందని మేదరమెట్ల లోని సింథైట్ కంపెనీ ఎదురు గ్రామస్థులు బుధవారం నిరసన చేపట్టి ఫ్యాక్టరీని మూయించారు. దీంతో గ్రామస్థుల ఆందోళన మేరకు గురువారం సింథైట్ యాజమాన్యం లాక్అవుట్ ప్రకటిస్తున్నట్లు నోటీసులను గేట్‌కు అంటించారు. కోరు రాకుండా ఉండడానికి కొన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, గ్రామస్థులు కోరుతో ఇబ్బంది పడుతున్నట్లు ఆందోళన చెందడంతో లాక్అవుట్ నిర్ణయం తీసుకున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. తదుపరి నిర్ణయాలు తీసుకునేవరకు లాక్ అవుట్ కొనసాగుతుందన్నారు. కోరు రాకుండా చర్యలు తీసుకుని ఫ్యాక్టరీ నడుపుకోవడానికి తమ కేమి అభ్యంతరం లేదని గతంలోనే గ్రామస్థులు అధికారులు తెలిపారు.

హాస్టల్ నిర్మాణానికి రూ.5.30 కోట్లు మంజూరు

ఎమ్మెల్యే ఏలూరి చొరవతో నిధులు మంజూరు

తీరనున్న గిరిజన విద్యార్థుల ఇక్కట్లు

పర్చూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : వసతుల లేమితో చాలీచాలని భవనంలో ఇక్కట్లు పడుతున్న పర్చూరు గిరిజన బాలుర ఇక్కట్లు తొలగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మాణానికి రూ.5.30 కోట్లు నిధులు మంజూరు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శిథిలావస్థకు చేరిన భవనంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. దీంతో ప్రభుత్వం విద్యార్థులకు అధునిక క్లాస్ రూమ్స్, హాస్టల్ బిల్డింగ్, మరుగుదొడ్లు తదితర వసతులతో కూడిన సొంత భవనం నిర్మాణం చేసుకునే విధంగా నిధులు మంజూరు చేసింది. దీనిలో భాగంగా నూతన తరగతి గదుల నిర్మాణం రూ.1.60 కోట్లు, నూతన హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి రూ.3.19 కోట్లు, ఫర్నీచర్ కొనుగోలుకు రూ.16 లక్షలు, అధునీకరణ పనులకు రూ.35 లక్షల చొప్పున విడుదల చేసింది. త్వరలో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నారు. ఎన్నో ఏళ్ళుగా వసతుల లేమితో ఇరుకు అద్దె భవనంలో నానా అవస్థలు పడుతున్న గిరిజన బాలువకు ఇక్కట్లు తీరనుండడంపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం

ఒంగోలు క్రైం, జూలై31(ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేయడమే కాకుండా తనను కులం పేరుతో దూషించి దాడి చేశారని సుదర్శ హిమబిందు గురువారం ఒంగోలు తాలుకా పోలీసులకు ఫిర్యా దు చేశారు. గత ఏడాది ఆగస్టులో పేర్నమిట్టకు చెందిన బండి నవీన్ ఉద్యో గాలు ఇప్పిస్తానంటూ తనతో పాటు తన స్నేహితుల వద్ద సుమారు రూ.10 లక్షలు నగదు తీసుకున్నాడని హిమబిందు తెలిపారు. ట్రిపుల్ఐటీ, ఐటీఐలలో అటెండర్‌పోస్టులు ఉన్నాయని చెప్పాడని, దీంతో అతనికి డబ్బులు ఇచ్చి ఏడాది నుంచి తిరుగుతున్నా సరైన సమాధానం చెప్పడం లేదని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈమేరకు పేర్నమిట్టలో ఉన్న అతని ఇంటికి వెళ్ళి డబ్బులు అడగగా నవీన్, అతని భార్య భాగ్యలక్ష్మి కలిసి తనను కులం పేరుతో దూషించి దాడి చేశారని హిమబిందు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొగాకు మార్కెట్ తిరోగమనం

- నాలుగున్నర నెలలు గడిచినా సగం కూడా పూర్తి కాని కొనుగోళ్లు
- నిత్యం మూడొంతుల బేళ్లు తిరస్కరణ
- వ్యాపారుల ఇష్టానుసారం వేలం
- మేలు రకం బేళ్ల కోసం పోటీపడుతున్నా ధరలపై సీలింగ్
- ఆందోళన చెందుతున్న రైతులు
- ఒంగోలు ఆర్ఎం ఆఫీస్ వద్ద ధర్నా

దక్షిణాది పొగాకు మార్కెట్ పూర్తి తిరోగమనంలో సాగుతోంది. వేలం ప్రక్రియ ప్రారంభమై నాలుగున్నర నెలలు గడిచినా ఇంతవరకు పండిన పంటలో సగం మించి కొనుగోలు జరగలేదు. నిత్యం అమ్మకాల కోసం వేలం కేంద్రాలకు వస్తున్న బేళ్లు భారీగా తిరస్కరణలు జరుగుతున్నాయి. మార్కెట్లో వ్యాపారుల ఇష్టారాజ్యం సాగుతోంది. మేలు రకం బేళ్ల కోసం పలు కంపెనీల బయ్యర్లు పోటీపడుతున్నా గరిష్ఠ ధర మాత్రం కిలో రూ.280 లేదా రూ.281కు మించడం లేదు. అదే సమయంలో లోగ్రేడ్ బేళ్లను అధికారులు సూచించే ధరకు కొనేందుకు ఏ ఒక్క కంపెనీ ముందుకు రావడం లేదు. అలా వ్యాపారులు కూటమి కట్టి గరిష్ఠ ధరలపై సీలింగ్ పెట్టి లోగ్రేడ్ బేళ్లను కొనుగోలు చేయకుండా తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు.

ఒంగోలు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : పొగాకు రైతులకు ఈ ఏడాది తిప్పలు తప్పడం లేదు. ఈ సీజన్‌లో దక్షిణాదిలో రైతులు పొగాకు పంటను భారీగా సాగు చేశారు. పొగాకు బోర్డు 105 మిలియన్ కిలోల పంట ఉత్పత్తికి అనుమతి ఇవ్వగా రైతులు విస్తారంగా సాగు చేయడంతో ఏకంగా 162 మిలియన్ల పంట ఉత్పత్తి అయినట్లు అంచనా. ఒంగోలు కేంద్రంగా దక్షిణాదిలో ఎస్ఎల్ఎస్, ఎస్‌బీఎస్ రిజయన్లు ఉన్నాయి. వీటిలో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో ఏడు, నెల్లూరు జిల్లాలో 4 వేలం కేంద్రాలు ఉన్నాయి. మార్చి 10న తొలిదశ, కొద్ది రోజులకు రెండవ దశ కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. కిలో గరిష్ఠ ధర రూ.280తో కొనుగోళ్లు మొదలయ్యాయి. అనంతరం ధరలు పెరుగుతాయని రైతులు భావించారు. నాణ్యత చెడకుండా ఉంటే మంచి ధరలు లభిస్తాయని మేలు రకం బేళ్లను అధికశాతం మంది రైతులు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేశారు.

మార్కెట్ ఒడిదొడుకులు

తొలుత నెల రోజులు కాస్తంత జోరుగానే మార్కెట్ సాగినా అనంతరం ఒడిదుడుకులు ప్రారంభం కాగా ఇంత వరకు అది కుదుట పడలేదు. నెలన్నర క్రితం మార్కెట్ తీరుపై రైతుల్లో అలజడి నెలకొంది. విదేశీ ఆర్డర్లు త్వరలో వస్తాయని అనంతరం ధరలు పెరుగుతాయని మేలు రకం బేళ్లను వేలం కేంద్రాలకు తీసుకరావాలని వ్యాపారులు సూచించారు. వారి వాదనకు బోర్డు అధికారులు కూడా వంతపాడటంతోపాటు రైతులకు నచ్చజె ప్పే ప్రయత్నం చేసి మార్కెట్‌లో సంక్షోభాన్ని తాత్కాలికంగా ఆపగలిగారు. అదే సమయంలో జిల్లాకు చెందిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడా వేలం కేంద్రాలు సందర్శించి హడాహుడి చేయడంతో కొద్ది రోజులు సజావుగా మార్కెట్ సాగినా తిరిగి నెల రోజులుగా దారుణంగా ఉంది.

ఉత్తరాదిన పెంపు.. దక్షిణాదిన దారుణం

ఉత్తరాదిలోని గోదావరి జిల్లాల్లో ఉన్న వేలం కేంద్రాల్లో కిలో గరిష్ఠ ధర ఏకంగా రూ.390కి వెళ్లి ప్రస్తుతం రూ.370కి అటు ఇటుగా సాగుతోంది. దక్షిణాదిలో మాత్రం గరిష్ఠ ధర కిలో రూ.280గానే ఉంది. మేలు రకం బేళ్ల కోసం పలు కంపెనీల బయ్యర్లు వేలం కేంద్రాల్లో పోటీపడుతున్నారే తప్ప ధర మాత్రం పెంచడం లేదు. గత ఏడాది ఇక్కడ కూడా గరిష్ఠ ధర కిలో రూ.360 వరకు ఇచ్చారు. ఈ పరిస్థితుల్లో కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న మేలు రకం బేళ్లను అమ్మకాలకు తెస్తే ధర లభించక నష్టపోతామని భావిస్తున్న రైతులు ఇళ్ల వద్ద ఉన్న లోగ్రేడ్ బేళ్లను అధికంగా తెస్తున్నారు.

లోగ్రేడ్ బేళ్ల తిరస్కరణ

వ్యాపారులు మాత్రం లోగ్రేడ్‌ను కొనుగోలు చేయడం లేదు. లోగ్రేడ్‌లో మంచిదిగా భావించే బ్రౌన్ ఇతర రకాలను గతం కన్నా కిలోకు రూ.20 నుంచి రూ.50 వరకు తగ్గించి కొంటున్న బయ్యర్లు, పూర్తి లోగ్రేడ్‌గా భావించే మొద్దుపచ్చ, మాడు రకాల జోలికి వెళ్లడం లేదు. ఆ గ్రేడ్‌ల ధరలను బోర్డు అధికారులు తగ్గించి బిడ్ పెడుతున్నా బయ్యర్లు కొనేందుకు ముందుకు రావడం లేదు. చివరకు కిలో రూ.150కి కూడా కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆ బేళ్లను అధికారులే నోబిడ్ చేస్తున్నారు. నిత్యం ఆయా వేలం కేంద్రాల్లో ఇలాంటి నోబిడ్ బేళ్లు భారీగా ఉంటున్నాయి. ఈ వారంలో పరిస్థితి పరిశీలిస్తే సగటున దక్షిణాది వేలం కేంద్రాలలో 30 శాతానికిపైగా నోబిడ్‌లు ఉంటున్నాయి. కొన్ని వేలం కేంద్రాల్లో ఏకంగా 40శాతం కన్నాపైనే ఉంటుండగా ఈనెల 29న టంగుటూరు కేంద్రంలో ఏకంగా 50.36 శాతం బేళ్లు నోబిడ్ అయ్యాయి. ఈనెల 28న దక్షిణాదిలో 35శాతానికి పైగా నోబిడ్‌లు ఉండగా 29న 32శాతం, 30వ తేదీన 26శాతంగా ఉన్నాయి. అంతకుముందు వారంలోనూ 31శాతానికి పైగానే నోబిడ్‌లు ఉన్నాయి. ఇంత తీవ్రంగా పరిస్థితి ఉండి వ్యాపారులను నియంత్రించడంలో బోర్డు అధికారులు విఫలం అవుతున్నారు.

ఆందోళన బాటలో రైతులు

మార్కెట్ తీరుపై తీవ్ర అవేదనతో పొదిలి వేలం



కేంద్రంలో గురువారం రైతులు నిరసనకు దిగారు. ఒంగోలులోని ఆర్ఎం కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నెలన్నర క్రితం హడాహుడి చేసి వేలం కేంద్రాలకు వెళ్లి సమీక్షలు చేసిన అధికారపక్ష ప్రజాప్రతినిధులు మార్కెట్ తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ప్రస్తుత తరుణంలో పట్టీనట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం దృష్టికి తమ అవేదనను తీసుకెళ్లి బర్లీ రైతులకు అందించిన విధంగా తమకు కూడా ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని ఎస్‌సీవీ పొగాకు రైతులు కోరుతున్నారు.

జిల్లాలోకి ప్రవేశించిన సాగర్‌జలాలు

2,500 క్యూసెక్కుల నీరు రాక

కాలువపై పర్యటించిన సీఈ శ్యాంప్రసాద్

సీఎం పర్యటన నేపథ్యంలో ఆరా తీసిన మంత్రి

అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు

త్రిపురాంతకం, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రజల తాగు సాగునీటి అవసరాలు తీర్చేందుకు సాగర్ కుడికాలువ ద్వారా విడుదలైన నీరు బుధవారం అర్ధరాత్రి జిల్లా సరిహద్దు పుల్లలచెరువు మండలం మానేపల్లి సమీపంలోని 85/3 మైలు వద్దకు చేరాయి. ప్రారంభంలో దాదాపు 1,900 క్యూసెక్కులు వచ్చిన నీరు క్రమేపి పెరిగి 2,500 క్యూసెక్కులు తగ్గకుండా వస్తున్నాయి. గురువారం ఉదయం త్రిపురాంతకం చేరిన సాగర్‌నీరు సాయంత్రానికి దూపాడు వద్దకు చేరాయి. ఈ నెల 2వ తేదీన జిల్లాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో నీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తమయ్యారు. దూపాడు వద్ద ప్రధాన కాలువపై ఎన్నెస్పీ అధికారులు చీఫ్ ఇంజనీర్ బి.శ్యాంప్రసాద్‌తో కలిసి డీఈ విజయలక్ష్మి, ఏఈ శివన్నారాయణ పర్యటించారు. సీఈ శ్యాంప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న 2,500 క్యూసెక్కుల నీరు తగ్గకుండా చివరివరకు అందేలా చూడాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా సాగరునీటి సరఫరాపై ఆరా తీసినట్లు ఆయన చెప్పారు. ప్రజలకు సాగునీటితో పాటు ఎక్కడెక్కడ తాగునీటి అవసరాలు ఉన్నాయో అన్నింటికీ సరిపడా నీటిని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు. కాగా గురువారం రాత్రికి కురిచేడు వరకు నీరు వెళ్లవచ్చని, శుక్రవారం ఉదయం 11 గంటలకు దర్శికి సాగరునీరు చేరుతుందని అధికారులు తెలిపారు.



కాలువలో ప్రవహిస్తున్న నీటిని పరిశీలిస్తున్న అధికారులు

జిల్లా సరిహద్దు వద్ద గుంటూరు నుంచి వచ్చే నీటిలో 2500 క్యూసెక్కులు తగ్గకుండా ఉండేలా చూసుకోవాలని సీఈ అధికారులకు సూచనలు చేశారు. వారితో పాటు జేఈ భరత్, వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దేవినేని చలమయ్య ఉన్నారు.

నాటి రన్నింగ్ కామెంటరీ మరిచారా..!

వైసీపీ కౌన్సిలర్ల ఆరోపణలను తిప్పి కొట్టిన టీడీపీ మహిళా కౌన్సిలర్లు

నాడు అభివృద్ధి గురించి మరిచి.. ప్రశ్నిస్తే రన్నింగ్ కామెంటరీ అన్నారు..

ప్రస్తుతం అభివృద్ధి జరుగుతుంటే ఆరోపణలా..

వైసీపీ కౌన్సిలర్లను నిలదీసిన టీడీపీ



వైసీపీ కౌన్సిలర్ కోటేశ్వరరావు విమర్శలను తిప్పికొడుతున్న టీడీపీ మహిళా కౌన్సిలర్లు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ

అద్దంకి,జూలై31(ఆంధ్రజ్యోతి): 'అప్పట్లో సమస్యలపై ప్రశ్నిస్తే రన్నింగ్ కామెంటరీ చేసిన విషయాన్ని మరిచి పోయారా..?' అని పలువురు మహిళా టీడీపీ కౌన్సిలర్లు వైసీపీ కౌన్సిలర్లపై తిరగబడ్డారు. అద్దంకి మున్సిపల్ అత్యవసర సమావేశం గురువారం చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాడివేడి చర్చ నడిచింది. వైసీపీ కౌన్సిలర్లు గుంజి కోటేశ్వరరావు, బాలు తదితరులు ఎన్టీఆర్ కాలనీ, నాటి జగనన్న కాలనీలు(ప్రస్తుతం ఎన్టీఆర్ నగర్‌లు)లలో చిల్లచెట్లు తొలగించాలని, ఇతర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అదే సందర్భంగా అద్దంకి పట్టణంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదన్నారు. దీంతో ఒక్కసారిగా కోపోద్రేకులైన టీడీపీ మహిళా కౌన్సిలర్లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాము సమస్యలపై ప్రశ్నిస్తే ఫోటోల కోసం ఫోజులిస్తున్నారని విమర్శించారని గుర్తు చేశారు. ఇతర ఇబ్బందికర వ్యాఖ్యలతో చేసిన రన్నింగ్ కామెంటరీ అప్పుడే మరిచి పోయారా అని విమర్శించారు. దీంతో వైసీపీ కౌన్సిలర్ వెనుకడుగు వేసి మిన్నకున్నారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అద్దంకి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. అజెండాలోని 20 అంశాలను ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ ప్రకటించారు. కమిషనర్ రవీంద్ర, కౌన్సిలర్లు, మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

టెండర్.. మళ్లీ వాయిదా

ఏటా ప్రభుత్వం జూలైలో పెంచుతుంది. అయితే అమృత్ టెండర్ సమయంలో పెంచిన ఎస్ఓఆర్ రేట్లు అందుబాటులోకి రాలేదు. పాత రేట్ల ప్రకారం టెండర్ పిలవగా కాంట్రాక్టర్లు కొత్త రేట్లు కోరుతుండటంతో 7న ముగియాల్సిన టెండర్‌ను వాయిదా వేశారు. సుమారు 4 నుంచి 5 శాతం వరకు ఎస్ఓఆర్ రేట్లను పెంచుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. పెరిగిన రేట్ల ప్రకారం 4 శాతాన్ని ప్రామాణికంగా తీసుకుంటే పనుల వ్యయం దాదాపు రూ.43.70 కోట్లు పెరగనున్నది. ఈ ప్రకారం రూ.1092.40 కోట్ల నుంచి రూ.1,136 కోట్లకు పెరగనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇక కాంట్రాక్టర్లదే నిర్వహణ బాధ్యత

మూడు జిల్లాల్లో అమృత్ 2.0 పథకం పనులను ఒకే ప్యాకేజి కింద పీపీపీ తరహాలో టెండర్ నిర్వహిస్తున్నారు. పనుల సమయంలో మొత్తం వ్యయంలో ప్రభుత్వం 50 శాతం సొమ్ము కాంట్రాక్టరుకు చెల్లిస్తుంది. పీపీపీ విధానంలో పదేళ్ల పాటు ఆయా పనుల నిర్వహణ బాధ్యత సంబంధిత కాంట్రాక్టర్‌దే. నిర్ణీత గడువులోపు పనులు దెబ్బతిన్నా కాంట్రాక్టరే నిర్వహించాల్సి ఉంటుంది. దీనివల్ల పనులు పూర్తి నాణ్యతతో జరుగుతాయని ఇంజనీర్లు చెబుతున్నారు. నిర్వహణ ఖర్చు కాంట్రాక్టరే భరించాల్సి ఉండటంతో పనుల్లో లోపాలు ఉండవంటున్నారు. ఇలా పూర్తి చేసిన పనికి పదేళ్లలో కాంట్రాక్టర్‌కు ప్రతి మూడు నెలలకు ఒకసారి మిగిలిన 50 శాతం నగదుకు వడ్డీతో కలిపి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇలా 40 వాయిదాల్లో కాంట్రాక్టర్ ఖర్చు చేసిన మొత్తాన్ని చెల్లిస్తుంది. అయితే ఈ నూతన విధానంలో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపుతారా లేదా అన్న సందేహాలు నెలకున్నాయి.

తనిఖీలు.. తాయిలాలు

(5వ పేజీ తరువాయి)

ఆరోపణలున్నాయి. వర్సిటీలోని ఓ అధికారి అండతో యథేచ్ఛగా అక్రమాలు సాగుతున్నాయని అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. తాను తనిఖీలకు రావాలంటే నాటుకోడి కూర, రాగి సంగటి ఉండాలనని ఓ అధికారి పట్టుపడుతున్నట్లు కళాశాలల యాజమాన్యాలు వాపోతున్నాయి. ఆయన తనిఖీలకు వస్తే అడిగినవన్నీ సమకూర్చాల్సి వస్తుందని తెలిపారు. మార్కాపురంలో ఓ కళాశాల నిర్వాహకులను వేధించిన ఓ ఆచార్యుడి విషయం ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ పేషీకి చేరినట్లు సమాచారం. వర్సిటీలో అనేక ఆరోపణలు ఉన్న ఓ అధికారి తనిఖీల పేరుతో లక్షల వసూలు చేస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు కళాశాలల యాజమాన్యాలు ఫిర్యాదు చేశాయని తెలిసింది.

- తెనాలిలో వైసీపీ నేతగా చలామణి అయ్యే వ్యక్తికి బాపట్ల డిగ్రీ కళాశాలలో విధులు అప్పగించారు. ఇదే వైసీపీ నేతకు నరసరావుపేటలో మరో వైసీపీ నేతకు చెందిన బీఈడీ కళాశాలలో అధ్యాపకుడిగా అప్రూవల్ ఇచ్చారు. ఇలా ఒకేసారి డిగ్రీ, బీఈడీ కళాశాలల్లో లెక్చరర్‌గా ఎలా అప్రూవ్ చేస్తారని అధ్యాపకులు ప్రశ్నిస్తున్నారు.
- ఒరిజినల్ సర్టిఫికెట్లు లేకపోయినా కేవలం జిరాక్స్ కాపీలతో తెలంగాణకు చెందిన అధ్యాపకులకు ఇక్కడి కళాశాలల్లో అప్రూవల్ ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి.
- ఓ వైసీపీ నేతకు చెందిన డిగ్రీ, బీఈడీ కళాశాలలో రెండింటికి ఒకేసారి అప్రూవల్ చేయడమే కాకుండా అరవై ఏళ్లు దాటిన వారిని అధ్యాపకులుగా నియమించినట్లు సమాచారం.

కృష్ణమ్మ పరవళ్లు

(5వ పేజీ తరువాయి)

చేపల షికారుకు వెళ్లకుండా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సాగర్ జలాశయం నుంచి 26 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేస్తుండడంతో గురువారం పర్యాటకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి జలశోయగాలను వీక్షించి తరించారు. సెల్ఫీలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు. ప్రాజెక్ట్ అందాలను తిలకిస్తూ సందడి చేశారు. ఎగువ నుంచి గురువారం 2 లక్షల 54 వేల 128 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్లు నీటిపారుదల శాఖ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా 60 గేట్లను 6 అడుగులు, 10 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు 2లక్షల 49వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు పశ్చిమ డెల్టా కాల్వలకు 16వేల 909 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. బ్యారేజి దిగువన నదీ పరివాహక ప్రాంత లంకల్లో నివాసితులు మత్స్యకారులు, పశుకాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

నిలకడగా ప్రవాహం..

కొల్లూరు మండలంలోని పెసర్లంక అరవింద వారధి వద్ద గంట గంటకు కృష్ణానది వరద ప్రవాహం పెరుగుతూ వచ్చింది. సాయంత్రం గండిలో నుంచి వరద ప్రవాహం కొల్లూరు నక్కపాయ వరకు గోతులను ముంచుతూ ప్రవహించింది. నదీ ప్రవాహాన్ని కొల్లూరు తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ అమర్‌వర్ధన్, ఆర్సీ ఏఈ విజయరాజులు పర్యవేక్షించారు. భట్టిప్రోలు మండల పరిధిలో విస్తరించి ఉన్న కృష్ణానదిలో కూడా వరద ప్రవాహం ప్రస్తుతం నిలకడగా కొనసాగుతుంది

బస్సులో సీటు కోసం ఘర్షణ

- ఉపాధ్యాయుడిపై యువకుల దాడి
- పరస్పరం కేసుల నమోదు

ఒంగోలు క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో సీటు విషయంలో ఇరువురు గొడవపడ్డారు. దీంతో ఆటోడ్రైవర్ తన బంధువులను పిలిపించుకుని టీచర్‌పై దాడి చేయించాడు. వివరాలలోకి వెళితే.. ఒంగోలు నగరం బిలాల్‌నగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ కరిముల్లా అద్దంకిలో ఆర్టీసీ బస్సు ఎక్కాడు. అదే బస్సులో మద్దిపాడులో టీచర్‌గా పనిచేసే రమేష్‌బాబు ఎక్కాడు. అయితే ముగ్గురు కుర్చునే సీటులో కరిముల్లాతో పాటు మరో వ్యక్తి మాత్రమే కుర్చున్నారు. దీంతో రమేష్‌బాబు వెళ్ళి అక్కడ కూర్చునే ప్రయత్నం చేయగా కరిముల్లా అడ్డుకున్నాడు. కొంచం సర్దుకొండి అంటూ రమేష్‌బాబు అక్కడే కూర్చున్నాడు. దీంతో వారి మధ్య మద్దిపాడు నుంచి గొడవ ప్రారంభమైంది. కరిముల్లా మొచేతితో టీచర్ రమేష్ బాబును నెడుతూ ఉండగా అదే సమయంలో ఆ యన చేయి కాస్త విసరడంతో కరిముల్లా ముక్కుకు తగిలి రక్తం కారింది. దీంతో కరిముల్లా వెంటనే బిలాల్ నగర్‌లో ఉన్న బంధువులకు ఫోన్ చేశాడు. పోతురాజుకాలువ వద్దకు బస్సు వచ్చిన తరువాత కరిముల్లా బంధువులు సుమారు 20మంది బస్సు ఎక్కి రమేష్‌బాబుపై పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేశారు. అనంతరం కరిముల్లాను 108 వాహనంలో రిమ్స్‌కు వెళ్ళి అక్కడ పోలీస్ అవుట్‌పోస్టులో ఫిర్యాదు చేశారు. . తనపై ఓ ప్రయాణికుడు దాడి చేశాడని పేర్కొన్నారు. అలాగే టీచర్ రమేష్‌బాబు ఒంగోలు తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనపై కొంతమంది యువకులు దాడి చేశారని తెలిపారు. ఈమేరకు రెండు కేసులు నమోదు చేస్తున్నట్లు సీఐ విజయకృష్ణ తెలిపారు.

బాధిత రైతుకు పరిహారం చెల్లింపు

సీఎస్‌పురం(పామూరు), జూలై 31(ఆంధ్రజ్యోతి): లోకాయుక్తా చొరవతో భూమిని కోల్పోయిన బాధిత రైతు శివయ్యకు రూ.20,11,645 నష్టపరిహారం చెల్లించారు. మండలంలోని ముసునూరు గ్రామంలో బెంగుళూరు- కడప- విజయవాడ కారిడార్ (ఎన్‌హెచ్554జి) కోసం సేకరించిన భూసర్వేలో శివయ్యకు చెందిన 1.72 ఎకరాల భూమి పోయింది. అందుకుగాను నష్టపరిహారం చెల్లించలేదని 2023లో లోకాయుక్తాలో ఫిర్యాదు చేశారు. ఉప లోకాయుక్తా అధికారి పి.రజిని ఆదేశాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక జిల్లా కలెక్టర్ (భూ సేకరణ) సమగ్ర నివేదికలు సమర్పించారు. సదరు భూమి ప్రైవేట్‌దిగా గుర్తించి నిషేధిత జాబితా నుంచి తొలగించామని పేర్కొన్నారు. ఈక్రమంలో బాధితుడు శివయ్యకు హైవే ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా నష్టపరిహారంగా చెల్లించారు.



ధేనువకొండ సమీపంలో వరి నారు మడి చుట్టూ రక్షణ గా చుట్టిన చీరలు

నారుమడికి రక్షణగా రంగు రంగుల చీరలు

ఆకర్షిస్తున్న రంగుల ప్రపంచం

అద్దంకి, జూలై31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధేనువ కొండ సమీపంలోని పొలాలలో వరినారుమడులు చేసే రైతులు రంగురంగులుగా ఉన్న చీరలను చుట్టూ ఏర్పాటు చేశారు. దీంతో జంతువులు నారుమడిలోకి వెళ్లకుండా ఉండడంతో పాటు పక్షులు కూడా దగ్గరలోకి రాకుండా ఉంటాయన్న ఉద్దేశ్యంతో రైతులు ఇలా చీరలతో కంచె ఏర్పాటు చేశారు. దీంతో ఈ ఏర్పాటు పలువురిని ఆకర్షిస్తోంది.

సీఎం సభను విజయవంతం చేయాలి

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లక్ష్మి

దర్శి, జూలై 31(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్ర బాబు సభకు భారీగా కార్యకర్తలు, రైతులు, ప్రజలు తరలి రావాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని మండలంలోని తూర్పువీరాయపాలెంలో 2వ తేదిన ప్రారంబిస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో అక్కడ ఏర్పాటుచేస్తున్న సభా వేదిక, హెలిప్యాడ్‌ను ఆమె పరిశీలించారు నిర్వాహకులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా చేయా లని సూచించారు. ఈసందర్భంగా ఆమె మా ట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అమ లుకు శ్రీకారం చుట్టడంతో అన్నదాతల్లో ఆనం దం వ్యక్తమవుతుందన్నారు. సీఎం చంద్రబా బు ఇచ్చిన హామీలను తుచ తప్పకుండా అ మలు చేస్తుండటంతో అన్నీవర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సీ ఎం సభ ఏర్పాట్లలో ప్రజలకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ట్రాఫిక్, పార్కింగ్ సమస్య లేకుం డా చూడాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ ని యోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, టీడీపీ మండల అధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, గుర్రం బాలకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

శరవేగంగా ఏర్పాట్లు

సీఎం చంద్రబాబు కార్యక్రమ ఏర్పాట్లు శర వేగంతో సాగుతున్నాయి. దర్శితూ ర్పుగంగవరం రోడ్డులో తూర్పువీరాయపాలెం వద్ద సీ ఎం చంద్రబాబు సభావేదిక ఏర్పాటు చేస్తు న్నారు. కొద్ది దూరంలోనే హెలిప్యాడ్ నిర్మి స్తున్నారు. రాష్ట్ర మంత్రి బాలవీరాంజనేయ స్వామి రెండు స్థలాలను పరిశీలించి అధికారు లకు సూచనలు చేశారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పలుశాఖల అధికారులు ఉదయం నుంచి రా త్రి వరకు రోజంతా సీఎం సభా ఏర్పాట్లలో ని మగ్నమయ్యారు. సీఎం సభను విజయవం తం చేసేందుకు టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సా గర్ దంపతులు నియోజకవర్గంలోని నాయకు లు, కార్యకర్తలతో చర్చిస్తున్నారు. ఎన్నికల తర్వాత ప్రప్రథమంగా సీఎం చంద్రబాబు దర్శి కి వస్తుండటంతో సభను విజయవంతం చే సేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు.



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ లక్ష్మి

అవీ..ఇవీ..

ఆలయాల అభివృద్ధికి కృషి

● నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్



భూమిపూజ చేస్తున్న డాక్టర్ మహేంద్రనాథ్

కఠారిపాలెం(చీరాల), జూలై 31 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని వివిధ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయనున్నట్లు టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డా.మహేంద్రనాథ్ పేర్కొన్నారు. గురువారం వేటపాలెం మండల పరిధిలోని కటారిపాలెం గ్రామంలో శ్రీసీతా రామాలయం పునఃనిర్మాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక శాసనసభ్యులు ఎంఎం కొండయ్య నిర్విరామంగా శ్రమిస్తున్నట్లు చెప్పారు. వివిధ వృత్తుల్లో ఉన్న ప్రజలకు ఆధ్యాత్మికతత్వం మనశ్శాంతిని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాశాలకు పుస్తకాలు మంజూరు



గ్రాంటు పత్రాన్ని అందుకుంటున్న కళాశాల ప్రతినిధులు

చీరాల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు పాఠ్య పుస్తకాల కోసం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కంపెనీ రూ.2 లక్షలు మంజూరు చేసింది. అందుకు సంబంధించిన పత్రాన్ని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావుకు అందజేశారు. అందుకు సంబంధించి ఆధునిక టెక్నాలజీ జావా, ఒరాకిల్ డేటా స్ట్రక్చర్స్, డేటా బేస్ మేనేజ్‌మెంట్ పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.జగదీష్, డా.హరిణి, డా.సుబ్బారావు, ఆర్‌వి రమణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయానికి ఇన్వర్టర్ బహూకరణ



సచివాలయ సిబ్బందికి ఇన్వర్టర్ బహూకరిస్తున్న సుబ్బారావు

వేటపాలెం (చీరాల), జూలై 31 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్ సేవలకు ఇబ్బందులు లేకుండా ప్రజలకు అధికారులు సహకరించాలని పత్తి సుబ్బారావు కోరారు. వేటపాలెం సచివాలయానికి గురువారం ఆయన ఇన్వర్టర్ బహూకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అనేక మంది నిరుపేదలు ఉన్నట్లు చెప్పారు. ఈక్రమంలో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందడం ఆన్‌లైన్ ప్రక్రియతో ముడిపడి ఉందన్నారు. దీంతో సచివాలయంలో విద్యుత్ అంతరాయం తలెత్తినపప్పుడు ఇన్వర్టర్ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి బాలిగ సురేంద్ర, పోతురాజు, బాలకృష్ణ, షమ్మీ, రాజేష్, శరత్‌కుమార్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం చూపాలి

● చేనేత జనసమాఖ్య ప్రతినిధుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న చేనేత కార్మికులు

దేశాయిపేట(చీరాల), జూలై 31 (ఆంధ్రజ్యోతి) : చేనేతల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని పలువురు చేనేత నాయకులు కోరారు. గురువారం రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వేటపాలెం మండలం దేశాయిపేట నుండి జాండ్రపేట వరకు జరిగిన ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీ చౌడేశ్వరి దేవాంగ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత రంగం సంక్షోభంలో ఉన్నట్లు వివరించారు. ఈక్రమంలో చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు మాచర్ల మోహనరావు, బీరక సురేంద్ర, దామర్ల శ్రీకృష్ణ, ఊటుకూరి వెంకటేశ్వర్లు, చుండూరు వాసు తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

రాయితీపై పశుగ్రాసం విత్తనాలు

అద్దంకిటౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): పాడి పశువులకు గడ్డిని పెంచుకోవడానికి కావాల్సిన గడ్డి విత్తనాలు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందిస్తుందని రైతులు సద్వినియోగపర్చుకోవాలని అద్దంకి పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కేవీ బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సీఎస్‌హెచ్- 24 రకం విత్తనాలు రాయితీపై ఇస్తుందన్నారు. ఒక ఎకరాకు 20 కిలోలు మాత్రమే అందిస్తామన్నారు. కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, పట్టదారు పాస్ పుస్తకం జిరాక్స్‌లను వెంట తెచ్చుకోవాలన్నారు. పశుగ్రాస విత్తనాలు ఏరియా పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఏక వార్షిక పంటగా ఉండి మూడు కోతల వరకు వస్తూ అధిక దిగుబడి ఇస్తుందన్నారు. ఈ గడ్డిరకం మేత పశువులకు రుచిగా ఉండి, అధికపాల దిగుబడికి ఉపయోగపడుతుందన్నారు. అద్దంకి, బొమ్మనంపాడు పశువైద్యశాలల పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన తెలిపారు.

ఖరీఫ్‌లో రైతులకు ఎరువులు అందజేయాలి

చీరాల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్‌లో సాగు చేసుకునేందుకు రైతులకు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతు సంఘం నాయకులు రామారావు, కొండయ్యలు డిమాండ్ చేశారు. ఒకవైపు సాగుకు అన్నదాతలు సన్నద్ధమవుతుండగా, ఎరువులు కొరత పెద్దఎత్తున ఉందని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి రైతుల సమస్యలు పట్టించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

నాడు నరకప్రాయం.. నేడు సాఫీగా

● రూపురేఖలు మారిన తిమ్మాయపాలెం-ఇలపావులూరు రోడ్డు ● పునరుద్ధరించని ధేనువకొండ ఆర్టీసీ బస్ సర్వీస్



నిర్మాణం పూర్తయిన దోర్నపువాగు వంతెన



తిమ్మాయపాలెం-ఇలపావులూరు ఆర్అండ్‌బీ రోడ్డు

అద్దంకి,జూలై31(ఆంధ్రజ్యోతి): మూడు మండలాల ప్రజలు వినియోగించే తిమ్మాయపాలెం-ఇలపావులూరు రోడ్డులో ఏడాది కిందటి వరకు ప్రయాణించాలంటే నరకయాతన అనుభవించాల్సి వచ్చేది. 10 కి.మీ దూరం వెళ్లాలన్నా గంట కంటే ఎక్కువ సమయం పట్టేది. అదే రోడ్డులో ఇప్పుడు ప్రయాణం సుఖమయంగా మారింది. సుమారు 20 కి.మీ దూరం ఉండే రోడ్డుకు కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత మంత్రి రవికుమార్ ప్రత్యేక దృష్టి సారించి సుమారు రూ.2.20 కోట్లు మంజూరు చేయించారు. తిమ్మాయపాలెం నుంచి ఇలపావులూరు వరకు సుమారు 20 కి.మీ దూరం ఉండగా తారు రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో పునః నిర్మాణం చేయడంతో పాటు పేరాయపాలెం వద్ద పూర్తిగా కుంగిపోయి రాకపోకలు నిలిచిన వంతెన స్థానంలో తాత్కాలిక వంతెన నిర్మాణం కూడా చేపట్టారు. దీంతో అద్దంకి మండలంలోని 10 గ్రామాలతో పాటు చీమకుర్తి, తాళ్లూరు మండలాలలోని పలు గ్రామాలకు రాకపోకలకు మరింత సులువుగా మారింది. గతంలో ఈ రోడ్డుపై ప్రయాణించిన ఇతర ప్రాంతాల వాహనచోదకులు ప్రస్తుతం ప్రయాణిస్తూ ' ఈ మార్గంలోనే వెళుతున్నామా..? మరో మార్గంలోనికి వచ్చామా..?' అన్న అన్న సంశయం కలిగే విధంగా రోడ్డు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. అయితే పేరాయపాలెం వద్ద వంతెన కూలడంతో రద్దు చేసిన అద్దంకి -ధేనువకొండ బస్ సర్వీసు మాత్రం రోడ్డు బాగుపడ్డ తర్వాత కూడా బస్ పునరుద్ధరించకపోవడంతో పేరాయపాలెం, ధేనువకొండ, ఉమ్మనేనివారిపాలెం గ్రామాల ప్రజలు అద్దంకి రావడానికి ఇబ్బందులు తప్పడం లేదు. ధేనువకొండ సర్వీస్‌ను వెల్లంపల్లి మీదుగా ఒంగోలుకు పొడిగించాలని, ఇలపావులూరు మీదుగా చీమకుర్తికి మరో సర్వీస్‌ను నడపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పీఏసీఎస్‌ల ద్వారా రైతాంగానికి ఉత్తమ సేవలు

కొండమంజులూరు పీఏసీఎస్ చైర్మన్ బత్తుల వెంకట్రావు



బాధ్యతలను స్వీకరిస్తున్న బత్తుల వెంకట్రావు

పంగులూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): కొండమంజులూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతాంగానికి ఉత్తమ సేవలు అందిస్తానని చైర్మన్ బత్తుల వెంకట్రావు అన్నారు. కొండమంజులూరు పీఏసీఎస్ చైర్మన్‌గా బత్తుల వెంకట్రావు, పాలకవర్గ సభ్యులుగా చింతలచెరువు రూబెన్, బత్తుల వెంకట్రావు గురువారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం టీడీపీ నేత చింతల సహదేవుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, సీనియర్ నాయకులు కేవీ.సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, కుక్క పల్లి ఏడుకొండలు, నార్నె సుబ్బారావు, పీఏసీఎస్‌లు అధ్యక్షులు అల్లం నేని బ్రహ్మానందస్వామి, రావుల సింగరకొండ, డీసీ అధ్యక్షులు కుక్కపల్లి ఆంజనేయులు, గుర్రం ఆదిశేఖర్, వరపర్ల సుబ్బారావు, పూనాటి రామంజనేయులు, మస్తాన్‌వలి, ఓబుల్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీకాంత్ అచ్చిరాజు, అశోక్, ఆదిరెడ్డి, శ్రీరామ్మూర్తి, సత్యవర్దన్, జగన్, శ్రీనివాసరెడ్డి, సీఈవో ఏల్చూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సుబ్బయ్య

బల్లికురవ : మండలంలోని వల్లాపల్లి గ్రామ సొసైటీ అధ్యక్షునిగా మాలపాటి సుబ్బయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం వల్లాపల్లి సొసైటీకి ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా మాలపాటి సుబ్బయ్య సభ్యులుగా మందా యాకోబు, షేక్ ఖాజావలిని నియమించింది. దీంతో నూతన కమిటీ బాధ్యతలను స్వీకరించింది. అనంతరం వారు మాట్లాడుతూ తమ నియమకానికి సిసార్సు చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు గ్రామ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు చింతల రామారావు, అల్లాఉద్దీన్, యేబు, అబ్దుల్ రహీం, హరిబాబు పాల్గొన్నారు.

వేగంగా బోర్ల మరమ్మతులు



నేతాజీనగర్‌లో బోరుకు బిగించిన కొత్త హెడ్ సామానులు

మార్టూరు, జూలై31 (ఆంధ్రజ్యోతి):గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలలో నిరాదరణకు గురైన చేతిపంపులు మరమ్మత్తులను కూటమి ప్రభుత్వం చేపట్టింది. రెండు నెలలులోనే మండలంలో దాదాపుగా 130 చేతి పంపులకు మరమ్మత్తులు చేశారు. వాటికి అవసరమైన హెడ్‌లు, వాటర్ ట్యాంక్, ఇనుపచైన్, హ్యాండిల్‌ను కొత్తవి ఏర్పాటు చేశారు. వైసీపీ హయాంలో ఈ బోర్లు మరమ్మతులకు గురైనా నాటి పాలకులు పట్టించుకోలేదు. దీంతో మండలంలోని పలు గ్రామాలలో చాలా బోర్లు వట్టిపోయాయి. దానికి తోడు గ్రామాలలో సిమెంటు రోడ్లు నిర్మాణం జరగడంతో, రోడ్డు ఎత్తు పెరగడంతో,రోడ్డు ప్రక్కన ఉన్న చేతిపంపులు భూమిలోకి కుంగిపోయాయి. దీంతో ఈ ఇబ్బందులను గమనించిన పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు మండలంలో తొలుత మరమ్మత్తులకు గురైన బోర్లును వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా మండలానికి మంజూరయిన రూ.10 లక్షల విలువైన బోర్ల సామానులతో వేగంగా గ్రామాలలో బోర్లు మరమ్మతులు చేపట్టారు. మండలంలోని బోర్లు బాగు చేసే సిబ్బంది నాగేశ్వరరావు, రఫీలు నిత్యం ఏదో ఒక గ్రామంలో మరమ్మతులు చేపడుతున్నారు. వాస్తవంగా మండలంలో 160కు పైగా బోర్లు మరమ్మతులకు గురయినట్లు అధికారుల రికార్డులో ఉంది .ఇప్పటికే 130 బోర్లును మరమ్మత్తులు చేశారు.దాదాపుగా ప్రతి గ్రామంలో సరాసరి 10 కు పైగా బోర్లును రిపేరు చేశారు. మార్టూరు గ్రామంలో అత్యధికంగా 40 బోర్లు మరమ్మత్తులకు గురి కాగా, వాటిలో 15 బోర్లు బాగు చేశారు. పూర్తిస్థాయిలో బోర్లను మరమ్మతు చేయడానికి ఇంకా 10 లక్షల విలువైన సామాన్లు అవసరమవుతాయని దీని కోసం ప్రతిపాదనలు పంపించినట్లు ఎంపీడీవో వై.శ్రీనివాసరావు తెలిపారు.

స్వామిత్వ సర్వేపై ప్రజలకు అవగాహన పెంచాలి



పర్చూరులో శిక్షణ ఇస్తున్న అధికారులు

ఇంకొల్లు, జూలై 31, (ఆంధ్రజ్యోతి) : స్వామిత్వ సర్వేపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో కిరణ్ అన్నారు. మండలంలోని గ్రామాలో నిర్వహించే సర్వేపై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు, సర్వేయర్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి సర్వేపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.

పర్చూరులో....

పర్చూరు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్వామిత్వ శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో సత్య నారాయణ మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామ పంచాయితీల్లో ఆగస్టు 1వ తేదీ నుంచి సర్వే నిర్వహించ నున్నట్లు తెలిపారు. గ్రామ కంఠాలలో గృహాలు నిర్మించు కున్న యజమానులు సర్వే సమయంలో అందుబాటులో ఉండాలని కోరారు. గృహ యజమానుల ఆస్తి ధ్రువీకరణపత్రాలు అందజేయడానికి సర్వే నిర్వహిచనున్నట్లు తెలిపారు.

పీటర్ కుటుంబ సభ్యులకు పరామర్శ



పీటర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంద కృష్ణ మాదిగ

చీరాల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : ఇండస్ట్రియల్ రిటైర్డ్ డిప్యూటీ డైరక్టర్ తాళ్లూరి పీటర్ కుటుంబ సభ్యులను ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పరా మర్శించారు. పీటర్ ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. ఈ క్రమంలో గురువారం రాత్రి కొత్తపేటలోని ఆయన నివాసంలో కుటుంబసభ్యులను కృష్ణ మాదిగ పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీటర్ కుటుంబ సభ్యులతో సుదీర్ఘ అవినాభావ సంబంధం ఉన్నట్లు చెప్పారు. ఆయన మృతిపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. మందకృష్ణతో బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, వందనం, రమేష్, నాగేశ్వరరావు, తేళ్ల రాంబాబు, శరత్ తదితరులు ఉన్నారు.

టిప్పర్‌ను ఢీ కొన్న లారీ

అద్దంకి, జూలై 31(ఆంధ్రజ్యోతి): టిప్పర్‌ను లారీ ఢీ కొట్టడంతో టిప్పర్ ఆయిల్ ట్యాంక్ పగిలి డీజిల్ రోడ్డు పాలయ్యింది. అద్దంకి పట్టణంలోని దామావారిపాలెం వద్ద గురువారం వేకువజామున గ్రావెల్ టిప్పర్ నామ్ రోడ్డులో నుంచి కలవకూరు రోడ్డులోకి మలుపు తిరుగుతుండగా నామ్ రోడ్డులో అద్దంకి పట్టణంలోకి వస్తున్న లారీ ఢీ కొట్టింది. టిప్పర్ ఆయిల్ ట్యాంక్‌ను లారీ ఢీ కొనడంతో పగిలి డీజిల్ మొత్తం నేలపాలయ్యింది. నామ్ రోడ్డులో కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం హైవే పె ట్రోలింగ్ పోలీసులు ట్రాఫిక్ పునరుద్ధరించారు.

నూతన పెన్షన్‌లు మంజూరు

చినగంజాం, జూలై 31(ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని 129 మంది జీవిత భాగస్వాములకు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పెన్షన్ మంజూరైనట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీహెచ్.పూర్ణచంద్రరావు గురువారం తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటూ మృతిచెందిన వారి భార్యలకు పెన్షన్ మంజూరైనట్లు తెలిపారు. చినగంజాం గ్రామ సచివాలయం-1 పరిధిలో 11 మందికి, చినగంజాం-2 గ్రామ సచివాలయం పరిధిలో ఐదుగురు , గొనసపూడిలో 15 మందికి, కడవకుదురు-1లో ఐదుగురు, కడవకుదురు-2లో 8 మందికి, కొత్తపాలెంలో 14 మందికి, మోటుపల్లిలో 10 మందికి, మున్నంవారిపాలెంలో 9 మందికి పల్లెపాలెంలో 4, పెదగంజాం-1లో 16 మందికి, పెదగంజాం-2లో 13 మంది, రాజుబంగారుపాలెంలో 8 మందికి, సంతరావూరులో 11 మంది మహిళలకు పెన్షన్ మంజూరైనట్లు తెలిపారు. శుక్రవారం వీరందరికీ పెన్షన్ అందజేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

విద్యాశాఖ అధికారుల ఏకపక్షధోరణి సరికాదు

ఇంకొల్లు,జూలై 31,(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో 97 శాతం ఉన్న పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను కాదని మూడు శాతం కూడా లేని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉపవిద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారుల పోస్టులు కట్టబెట్టడం సరికాదని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం బాపట్ల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు దేవరకొండ ప్రసాదరావు, పిడపర్తి పేరిరెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌరవ న్యాయస్థానాలు యథాస్థితిని కొనసాగించాలని చెప్పినప్పటికీ, ఏకపక్షంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు అనుకూలంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖ అధికారుల పోస్టులకు ఇన్‌చార్జులుగా ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రధానోపాధ్యాయులకు మాత్రమే కాకుండా ఆ యాజమాన్యంలోని స్కూల్ అసిస్టెంట్లుతో భర్తీ చేయడానికి పూనుకోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

పోలేరమ్మ ఆలయంలో విశేషపూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

యద్దనపూడి,(మార్టూరు)జూలై31 (ఆంధ్రజ్యోతి):యద్దనపూడి మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో గురువారం గ్రామదేవత పోలేరమ్మ, ఉపదేవత ఊర అంకమ్మతల్లి అనంత వార్షిక కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో అమ్మవారి విగ్రహాలను ప్రత్యేక అలంకరించారు. మహిళలు అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీర, రవిక, గాజులు, పూసలు, మంగళ ద్రవ్య సారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా ఆలయ అర్చకులు నారాయణం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవార్ల మూలమూర్తుల విశేష కుంకుమ, పుష్ప అర్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

మార్టూరు, జూలై31(ఆంధ్రజ్యోతి):మార్టూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టీబీ వ్యాధి గ్రస్తులకు 11 రకాల పౌష్టికాహారకిట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీబీ యూనిట్ వైద్యాధికారి డాక్టరు శ్రీహర్ష, జిల్లా క్షయ పీపీఎం సమన్వయకర్త డి.కార్తీక్, డాక్టరు సీహెచ్ అశోక్‌రెడ్డి, కె రాంబాబు,వెంకటరత్నం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకుని ద్విచక్ర వాహనం చోరీ

● ఈపూరుపాలెంలో కేసు నమోదు

ఈపూరుపాలెం(చీరాల), జూలై 31 (ఆంధ్రజ్యోతి) : సరదాగా సముద్ర తీరంలో గడిపేందుకు వచ్చిన పర్యాటకుని ద్విచక్ర వాహనంపై చోరీకి గురైంది. ఒంగోలు సమీపంలోని త్రోవగుంటకు చెందిన పాలపర్తి జయపాల్ గత బుధవారం వాడరేవు సముద్ర తీరానికి వచ్చాడు. ఒడ్డున వాహనం పార్కింగ్ చేసి సముద్రంలో మునిగి వచ్చిన తర్వాత చూస్తే వాహనం కనిపించ లేదు. ఈక్రమంలో ఈపూరుపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటనపై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకులు, ఏటీఎంల వద్ద సీసీకెమెరాలు తప్పనిసరి



బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న సీఐ సుబ్బరాజు

అద్దంకి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): బ్యాంక్‌లు, ఏటీఎంల వద్ద సీసీ కెమెరాలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని సీఐ సుబ్బరాజు అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో అద్దంకి పట్టణంలోని బ్యాంకుల అధికారులతో సీఐ సుబ్బరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని బ్యాంక్‌ల వద్ద చోరీలు జరగకుండా, ఒకవేళ చోరీ జరిగితే వెంటనే దొంగలను గుర్తించే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అదే సమయంలో మరమ్మతులకు గురైన సీసీ కెమెరాలు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అనుమానిత వ్యక్తులను గుర్తిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు.

మహిళల రక్షణకే శక్తి యాప్



రావినూతల హైస్కూల్‌లో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

మేదరమెట్ల, జూలై 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా శక్తియాప్‌ను ఏర్పాటు చేసినట్లు కొరిశపాడు ఎస్ఐ వై.సురేష్‌బాబు తెలిపారు. గురువారం మండలంలోని రావినూతల, పమిడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థినులకు శక్తియాప్ గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు 7993485111 నంబరుకు ఫోన్ చేసినా, వాటప్ మెసేజ్ చేసినా, వెంటనే శక్తిబృందాలు స్పందించి ఆదుకుంటాయన్నారు. ఈ నెంబరు 24 గంటలు అందుబాటులో ఉంటుందని చెప్పారు. విద్యార్థినుల అ వగాహన కోసం ఏది మంచి స్పర్శ ఏది చెడు అనేది వివరించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాల గురించి వివరించారు. కార్యక్రమంలో చీరాల సబ్‌డివిజన్ శక్తి బృందం ఎస్ఐ హరిబాబు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై 5న నిరసన



సమావేశమైన ప్రజా సంఘాల నాయకులు

అద్దంకిటౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ చార్జీలు నిలువు దోపిడిని పెంచే ప్రమాదకర స్మార్ట్ మీటర్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్ కోరారు. గురువారం అద్దంకిలోని అంబేద్కర్ భవనంలో ఏఐటీయూసీ నాయకులు కేఎల్‌డీ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మజూందర్ మాట్లాడుతు విద్యుత్ స్మార్ట్ మీటర్లు రానున్న రోజుల్లో ప్రజలను లూటీ చేసే దోపిడి సాధనాలుగా మారతాయన్నారు. ప్రజలను చైతన్య పరిచి ఉద్యమించే కార్యక్రమంలో భాగంగానే 5న జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలందరు పాల్గొన్నాలని కోరారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జ్యోతి రమేష్, పి.రవి, ఆర్ కోటేశ్వరరావు, ఈ.నాగేశ్వరరావు, నాగసూరి శ్రీనివాసరావు, కె.రఘుచంద్, తంగిరాల వెంకటేశ్వర్లు, పెద్దవలి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.